NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమవారం 13-1-2025

కలక్టరేట్‌లో రసాభాస. అందరి ముందే కొట్టుకున్న ఎమ్మెల్యేలు!

ఎమ్మెల్యేలు సంజయ్ కౌశిక్ రెడ్డి మధ్య వాగ్వివాదం

ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. పరస్పరం చేయిచేసుకున్నఘటన

తెలంగాణ రాజకీయాలు మరోసారి హాట్ టాపిక్!

బ్యూరో చీఫ్ నీలగిరివార్త

కరీంనగర్ కలక్టరేట్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమీక్షా సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మధ్య వాగ్వివాదం జరగటంతో తోపులాటకు దారి తీసింది.దీంతో తెలంగాణ రాజకీయాలు మరోసారి హాట్ టాపిక్ గా మారాయి.సంజయ్ మాటల మద్యలో ఆయన దే పార్టీ అని కౌశిక్ నిలదీత గొడవ.ఈ మేరకు సమావేశంలో సంజయ్ మాట్లాడుతుండగా సంజయ్ ది .ఏ పార్టీ అంటూ కౌశిక్ నిలదీయడం తో గొడవ మొదలైంది. దీంతో ఒకరిపైకి ఒకరు దూసుకు రాగా అక్కడున్న వారంతా అదుపు చేసేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ ఆగకుండా కౌశిక్ రెడ్డి ముందుకు దూసుకెళ్లడంతో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. పరస్పరం చేయి చేసుకున్నారు. దీంతో కౌశిక్ రెడ్డిని బలవంతంగా పోలీసులు బయటకు తీసుకెళ్లారు. అయితే ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్, పొన్నం, శ్రీధర్ బాబు ఉండటం గమనర్హం. కాగా ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి.

త్రాగునీటి కోసం దోర్నాల మార్కాపురం రహదారిపై ఖాళీ బిందెలతో మహిళలు ధర్నా

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 12.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, చిన్న దోర్నాల గ్రామంలో త్రాగేందుకు నీళ్లు లేక అనేక అవస్థలు పడుతున్నామంటూ. దోర్నాల మార్కాపురం రహదారిపై ఖాళీ బిందెలతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా ఆదివారం నిర్వహించారు. త్రాగు నీరు లేక, పశువులకు త్రాగేందుకు నీరు లేక అనేక అవస్థలు పడుతున్నామంటూ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆందోళన చేపట్టారు. దోర్నాల మార్కాపురం రహదారిపై సుమారు గంటసేపు వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడ్డారు. సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా మా గ్రామానికి త్రాగునీటి సమస్యను పరిష్కరించలేదని మేము ధర్నా చేస్తున్నామని మహిళలు వాపోయారు. చిన్నపిల్లల సైతము త్రాగేందుకు సుక్క నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మంతనాలమ్మకు మా గుంట రాఘవరెడ్డి ప్రత్యేక పూజలు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 12.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలంలోనీ నల్లమల అటవీ ప్రాంతం పెద్ద మంతనాల గిరిజన గ్రామంలో వెలసిన గిరిజనుల ఆరాధ దైవము మంతనాలమ్మకు, ఒంగోలు ఎంపీ మా గుంట శ్రీనివాసరెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్. ఏరువ.మల్లికార్జున్ రెడ్డి, టి. ఎన్.టి.యు. సి. ప్రధాన కార్యదర్శి బట్టు. సుధాకర్ రెడ్డి, మా గుంట. రాఘవ రెడ్డికి పూల మాలలతో, బొకేలతో, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బట్టు విద్యాసంస్థల అధినేత, బట్టు. రమణారెడ్డి, టిడిపి నాయకులు చంటి, అంబటి. వీరారెడ్డి, షేక్.మంజు,శ్రీను, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్‌ను షేక్షావలి మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించారు

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 12.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ ను దోర్నాల సేఫ్టీ డైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలి హైదరాబాదులోని తన నివాసంలో మర్యాదపూర్వకముగా కలిసి క్యాలువలతో ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరము ఈనెల 25వ తేదీన జరగనున్న తన వివాహ ఆహ్వాన పత్రికను ఇచ్చి సగర్వంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ డైవర్స్ యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పల్లెటూర్లు పిలుస్తోన్నయ్! పట్టణాలు పరుగు పెడుతున్నయ్!

తెలుగు పల్లెలకు సంక్రాంతి శోభ దారులన్నీ గ్రామాల వైపే!

ఒకవైపుసంక్రాంతిపండగమరోవైపువరుస శెలవులు కలిసి రావడం

సంక్రాంతి అంటేనే సందడి సొంతూరి కెళ్తేనే పండుగ మజా!

హైదరాబాదే కాదు,విజయవాడ లోనూ ఇదే పరిస్థితి

చెన్నూరి అన్వేషి ,బ్యూరో చీఫ్ నీలగిరివార్త

సంక్రాంతికొస్తున్నాం. సిన్మాకాదు రియాలిటీ. లక్షలమంది ఒక్కసారి సొంతూరి బాట పడితే ఎలా ఉంటుంది. నేషనల్ హైవే కూడా కచ్చారోడ్డులా మారిపోయింది. గమ్యం దిశగా ప్రయాణం సాగుతూనే ఉంది. తెలుగు రాష్ట్రాలకు సంక్రాంతి ఫీవర్. సంక్రాంతికి సొంతూళ్ల బాట పట్టిన జనం. నిన్న సాయంత్రం నుంచే రద్దీగా మారిన రోడ్లు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో పెరిగిన రద్దీ. శని, ఆది వారాలు కలిసి రావడంతో మూడు రోజులు ముందుగానే ఊరిబాట పట్టిన జనం

సంక్రాంతి అంటేనే సందడి సొంతూరి కెళ్తేనే పండుగ మజా!

సంక్రాంతి అంటేనే సందడి.సొంతూరి కెళ్తేనే పెద్ద పండుగ మజా. అందుకే చలోచలో అంటూ సొంతూళ్లకు పయనమయ్యారు లక్షలమంది. బంధుమిత్రులతో సంక్రాంతిని ఎంజాయ్ చేసేందుకు కుటుంబాలతో బయలుదేరారు. బస్సులు కిటకిట లాడుతున్నాయి. రైలు బోగీల్లో కాలుపెట్టేందుకు కూడా స్థలం దొరకడం లేదు. చాలామంది సొంత వాహనాల్లో సొంతూళ్లకు బయలుదేరడంతో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరాయి

వేల వాహనాలు ఒక్కసారిగా రోడ్డెక్కటంతో హైదరాబాద్- విజయవాడ నేషనల్ హైవే సహా ముఖ్య రహదారులపై ట్రాఫిక్ స్లోగా కదులుతోంది. శుక్రవారం రాత్రినుంచే వాహనాల రద్దీ పెరగటంతో పంతంగి టోల్ ప్లాజా దగ్గర ట్రాఫిక్‌ని కంట్రోల్ చేస్తున్నారు పోలీసులు. వాహనాల రద్దీతో విజయవాడ వైపు 10 టోల్‌బూత్‌లు తెరిచారు. సాధారణ రోజుల్లో 35వేల నుంచి 45వేల వాహనాలు వెళ్తాయని, సంక్రాంతి పండుగ సందర్భంగా వాటి సంఖ్య పెరిగిందని చెబుతున్నారు.

ఒకవైపు సంక్రాంతి పండగ మరోవైపువరుస శెలవులు కలిసి రావడం

ఒకవైపు సంక్రాంతి పండగ మరోవైపు శని, ఆదివారాలు కలిసిరావడంతో లక్షలమందిసొంతూళ్లకు క్యూకట్టారు హైదరాబాద్-విజయవాడ హైవే హెవీ ట్రాఫిక్‌తో నిండిపోయింది. జిల్లాలకు వెళ్లే రహదారుల పరిస్థితి కూడా అలాగే ఉంది. రహదారులే కాదు.. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వేస్టేషన్లతో పాటు ఎంజీబీఎస్, జూబ్లీ బస్‌స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి.

హైదరాబాదే కాదు,విజయవాడ లోనూ ఇదే పరిస్థితి

విజయవాడకు చేరుకున్నాక అక్కడి నుంచి తమ ప్రాంతాలకు తరలి పోతున్నారుసంక్రాంతి ప్రయాణికులు వేల వాహనాలు ఒక్కసారిగా రోడ్డెక్కటంతో హైదరాబాద్- విజయవాడ నేషనల్ హైవే సహా ముఖ్య రహదారులపై ట్రాఫిక్ స్లోగా కదులుతోంది. శుక్రవారం రాత్రినుంచే వాహనాల రద్దీ పెరగటంతో పంతంగి టోల్ ప్లాజా దగ్గర ట్రాఫిక్‌ని కంట్రోల్ చేస్తున్నారు పోలీసులు. వాహనాల రద్దీతో విజయవాడ వైపు 10 టోల్‌బూత్‌లు తెరిచారు. సాధారణ రోజుల్లో 35వేల నుంచి 45వేల వాహనాలు వెళ్తాయని, సంక్రాంతి పండుగ సందర్భంగా వాటి సంఖ్య పెరిగిందని చెబుతున్నారు.

ఒకవైపు సంక్రాంతిపండగ. మరోవైపు శని, ఆదివారాలు కలిసి

రావడంతో లక్షలమందిసొంతూళ్లకుక్యూకట్టారు. హైదరాబాద్-విజయవాడ హైవే హెవీ ట్రాఫిక్‌తో నిండిపోయింది. జిల్లాలకు వెళ్లే రహదారుల పరిస్థితి కూడా అలాగే ఉంది. రహదారులే కాదు. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వేస్టేషన్లతో పాటు ఎంజీబీఎస్, జూబ్లీ బస్‌స్టేషన్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. గోదావరి జిల్లాల్లో సంక్రాంతి సంబరాలకు ఈసారి అదనపు ఆకర్షణవుతున్నాయి పడవ పందేలు. ఆత్రేయపురంలో సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ స్విమ్మింగ్, ముగ్గులు, గాలిపటాల పోటీలతో మొదలైంది. 12న డ్రాగన్ బోటు పందేలు.. 13న పడవ పందేలు కోనసీమ సంక్రాంతి సంబరాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. అమలాపురం ఆత్రేయపురం మెయిన్ కెనాల్‌లో ఆహ్లాదకర వాతావరణంలో కేరళను తలపించేలా పడవ పందేలకు ఏర్పాట్లు చేశారు.

ఏ పండెం అయినా పండుగపూట ఆటవిడుపే. వీటన్నిటినీ మించింది ఆత్మీయ అనుబంధం.ఐనవాళ్లతో రెండు,మూడు రోజులు ఆనందంగా గడపడం. సిటీల్లో ఫాస్ట్ ఫుడ్‌లకు అలవాటుపడ్డ ప్రాణాలు ఊళ్లో అమ్మచేతివంటని ఆ నాలుగు రోజులూ రుచి చూస్తాయి. పెద్దల ప్రేమాభిమానాలు పిల్లలకు పదికాలాలు గుర్తుండిపోతాయి. కాంక్రీట్ జంగిల్‌నుంచి పచ్చని పల్లెటూరికి వెళ్లినప్పుడు ప్రతీక్షణం ఆస్వాదించండి. మిగతావన్నీ పక్కనపెట్టి పండుగ అనుభూతుల్ని మూటగట్టుకుని తిరిగిరండి.

హెచ్ఎన్ఎస్ఎస్ నీటి విడుదలపై ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి స్పందన

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (12 జనవరి)

హంద్రీ నీవా ప్రధాన కాలువ నుంచి 3 టీఎంసీ నీటిని 392 క్యూసెక్కుల సామర్థ్యంతో విడుదల చేయాలని జి.ఓ ఆర్.టి. నంబర్ 82 ప్రకారం ఉంది. కానీ, ఈ ఏడాది కేవలం "0.40 టీఎంసీ" మాత్రమే విడుదల చేశారు, అదే సమయంలో 200 క్యూసెక్కుల నీరు మాత్రమే వస్తోంది.

ప్రస్తుతం గండికోట రిజర్వాయర్‌లో "2.12 టీఎంసీ" మాత్రమే నీరు మిగిలి ఉండడంతో త్రాగునీటి మరియు సాగునీటి అవసరాలు సమస్యగా మారాయి. ఈ విషయాన్ని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా గారికి వివరించారు. తక్షణమే 392 క్యూసెక్కుల సామర్థ్యంతో నీటిని విడుదల చేయాలని కోరారు.

ఘనంగా బుట్టా శివ నీలకంఠ జన్మదిన వేడుకలు

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (12 జనవరి)

ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ సిపి కార్యాలయం నందు బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయడం, బుట్టా ఫౌండేషన్ ద్వారా జరుపుతున్న సేవలను కొనియాడడం జరిగింది మరియు శివ నీలకంఠ సమాజసేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయనకు సుదీర్ఘ ఆయురారోగ్యాలు,విజయాలతో నిండిన జీవితాన్ని పార్టీ శ్రేణులు అందరూ ఆకాంక్షించారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప , మునిసిపల్ చైర్మన్ డాక్టర్ రఘు , మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ ,చేనేత జిల్లా అధ్యక్షులు యం.కె. శివ కుమార్ , జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె. రాజశేఖర్ జిల్లా అధికార ప్రతినిధి సునీల్ కుమార్ ,మాజీ ఎల్.ఎల్.సి డైరెక్టర్ గడ్డం నారాయణ రెడ్డి , మాజీ జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ అల్తాఫ్ ,కౌన్సిలర్ సుధాకర్ ,జెరు బండి రఘువీర ప్రభాకర్ , భాష , రమేష్ బాబు మంజునాథ్ , నభిగారు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యువజన దినోత్సవం వేడుకలు

ఎమ్మిగనూరు నీలగిరి వార్త (12 జనవరి)

వైయస్ఆర్ సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు మునిసిపాలిటీ పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప మునిసిపల్ చైర్మన్ డాక్టర్ రఘు ,జిల్లా అధికార ప్రతినిధి సునీల్ కుమార్ మాట్లాడుతూ,స్వామి వివేకానంద జీవిత స్ఫూర్తి యువతకు మార్గదర్శకమని, ఆయన చారిత్రక శికాగో ప్రసంగం ద్వారా భారత ఆధ్యాత్మికతను విశ్వవ్యాప్తంగా చాటిచెప్పిన గొప్పతనాన్ని గుర్తు చేశారు.వివేకానంద జీవితం నుండి అభ్యాసించాల్సిన విలువల గురించి వివరించారు."ఉత్తిష్ఠత, జాగ్రత, ప్రాప్య వరాన్నిబోధత" అనే నినాదం యువతలో నూతన శక్తి నింపిందని పేర్కొన్నారు.సమాజ అభివృద్ధి కోసం వివేకానంద గారు చేసిన సేవలను కొనియాడారు. ఆయన విగ్రహాన్ని ఎమ్మిగనూరు పట్టణంలో ఏర్పాటు చెయ్యాల్సిన అవశ్యకత ఎంతైన ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ , చేనేత జిల్లా అధ్యక్షులు యం.కె. శివ కుమార్ , జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి యు.కె. రాజశేఖర్ , మాజీ ఎల్.ఎల్.సి డైరెక్టర్ గడ్డం నారాయణ రెడ్డి , మాజీ జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ అల్తాఫ్ ,కౌన్సిలర్ సుధాకర్ ప్రభాకర్, భాష, రమేష్ బాబు, మంజునాథ్, నభి తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

భారతదేశ గొప్పతనాన్ని నలుమూలల వ్యాపింపజేసిన స్వామి వివేకానంద

బండ్రేడ్డి రజని

బాపట్ల, నీలగిరి వార్త, జనవరి 12 :

సనాతన ధర్మం గురించి ప్రపంచ దేశాలలో వివరించి భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచం నలుమూలల వ్యాపింపజేసిన వ్యక్తి స్వామి వివేకానంద అని సమాజ సేవకురాలు బండ్రేడ్డి రజని అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం బాపట్ల పట్టణంలో విజయలక్ష్మిపురం నందు ఉన్న రామకృష్ణ సేవా సమితిలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా బండ్రేడ్డి రజని మాట్లాడుతూ స్వామి వివేకానంద గొప్ప ఆధ్యాత్మికవేత్త అని కొనియాడారు.అలాగే అయన చెప్పిన సూక్తులు ఎన్నో మన జీవితాలకు ఉపయోగపడతాయని వివరించారు.

ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 12.

ఎర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలకు, వైఎస్ఆర్సిపి నాయకులకు, కార్యకర్తలకు, మరియు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, ఎర్రగొండపాలెం నియోజకవర్గ, విద్య, ఉపాధ్యాయ,వ్యవసాయ, రంగాలలో ముందడుగు వేయాలని, ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో, తమ కుటుంబ సభ్యులతో సంక్రాంతి పండుగను జరుపుకోవాలని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆకాంక్షించారు. ప్రజలు వాహనాలపై ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, ముఖ్యంగా యువత వాహనాలపై అతి వేగంగా వెళ్లకుండా, నిబంధనలు పాటిస్తూ, ప్రయాణం చేయాలని తాటిపర్తి. చంద్రశేఖర్ తెలిపారు.

కొత్తకొండ వీరన్న జాతరలో ఉచిత తాగునీటి కేంద్రాలు

భక్తుల దాహార్తిని తీర్చేందుకే జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి ఆలోచన

భీమదేవరపల్లి: జనవరి 12= నీలగిరి వార్త ప్రతినిధి)

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం హనుమకొండ జిల్లా శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానానికి మరియు జాతరకు వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకే జాతరలో చల్లని నీళ్ళను అందిస్తున్నట్లు ఆదివారం రోజున బిజెపి రాష్ట్ర నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి తెలిపారు కొత్తకొండ జాతరలో ఆలయ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా ఆలయ ఈవో కిషన్ రావులతో కలిసి జెఎస్ఆర్ మినరల్ వాటర్ కేంద్రాలని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, నాయకులు, డాక్టర్ ఎదులపురం తిరుపతి, శ్రీ రామోజీ మొండయ్య తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరు వివేకానందుని అడుగుజాడల్లో నడవాలి

ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 12

ప్రతి ఒక్కరూ వివేకానందుని అడుగుజాడల్లో నడిచి దేశగా ఔన్నత్యాన్ని పెంచాలని బిజెపి ఎల్కతుర్తి మండల అధ్యక్షులు మంతూర్తి శ్రీకాంత్ యాదవ్ అన్నారు ఆదివారం మండలంలోని బస్ స్టాండ్ వద్ద నిర్వహించిన 162 వ స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత యువతలో చైతన్యాన్ని రగిల్చి, సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనుడు వివేకానందుడని, ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ప్రతిరంగంలో ముందుండాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముస్కే వెంకటేష్ యాదవ్. జనగని కిష్టయ్య.ఎర్రోళ్ల రాజు.ఆడేపు శ్రీవర్ధన్.చిదురాల వెంకటేష్.కొమ్మిడి నిరంజన్ రెడ్డి మాజీ సర్పంచ్.అల్లి కుమార్. ఠాకూర్ షాం సింగ్.ఎడ్ల రగొత్తం రెడ్డి. అంబీర్ శ్రీనివాస్. గణేష్ శ్రీనివాస్. తేజ దాసరి. పోలు కొటేశ్వర్. శ్రవణ్.చదిరం రాకేష్. బోడపట్ల రాజు. పొలు శివసేన. మంతుర్థి తిరుపతి మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి రోడ్డులో వాహనాలకు అమర్చిన రేడియం రిఫ్లెక్టీవ్ టేప్

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా తేదీ 12-01-2025 నాడు రామారెడ్డి రోడ్డులో వాహనాలకు రేడియం రిఫ్లెక్టీవ్ టేప్ అమర్చడం జరిగింది. రాత్రి వేళలో ముందుగల వాహనాలను గుర్తించి ప్రమాదాలు జరుగకుండా ఉండటానికి వాహదారులందరు వీటిని అమర్చుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమములో సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారి కె. బిక్షపతి, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, మరియు హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

పుడమికి తొలిచూరు బిడ్డలం

- ఆదిలో దేశాన్ని ఏలినా మహా హాదిగలం
- వర్గీకరణ అమలుకై మాదిగలంతా ఏకంకండి
- కాంగ్రెస్ ప్రభుత్వంతో తాడోపేడో తెలుసుకుందాం
- ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుల సభను విజయవంతం చేయండి
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈరా రమేష్ మాదిగ

ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 12

ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో కనకన కంజర డప్పుల మోతతో వాడవాడ తిరుగుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో జరగబోయే వేల గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనకై ప్రతి ఒక్కరు డప్పుతో తరలిరావాలని ఎమ్మార్పీఎస్ చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బొంకూరి సదానందం ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ తీసిన మాదిగ కళాకారులు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈర రమేష్ మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో మాదిగల యొక్క చిరకాల కోరిక వర్గీకరణ దేశ ఉన్నత న్యాయస్థానము సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యులతో వేసిన కమిటీ దేశవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీల యొక్క సమస్యలను వాదన పరిశీలిన అనంతరం ప్రతి రాష్ట్రంలో అమలు చేసుకోవచ్చని 6:1 తీర్పు నిచ్చిన ధర్మాసనం దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఎస్సీలను వర్గీకరించుకోవచ్చు తీర్పునిచ్చినప్పటికీ దేశంలో వర్గీకరణ అమలు చేస్తామని మొదటిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేసి తీరుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న విధానానికై ఈనెల హైదరాబాద్ మహానగరంలో ఫిబ్రవరి 7న వేల గొంతులు లక్ష డప్పుల మహాసభకు ప్రతి గ్రామం నుండి 30 మందికి తగ్గకుండా స్వచ్ఛందంగా డప్పు పట్టుకొని సభను విజయవంతం చేయాలని కోరారు ఫిబ్రవరి 7 లోపు అమలు చేస్తే ప్రభుత్వానికి కృతజ్ఞతగా డప్పుల ప్రదర్శన ఉంటుందని లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చావు డప్పుల మోత మ్రోగ బోతుందని అన్నారు ఇప్పటికైనా నిర్లక్ష్యం చేయకుండా ఎస్సీలను జనాభా దామాషా ప్రకారము ఏ బి సి డి లు గా అమలు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం హైదరాబాద్ మహానగరంలో జరగబోయేటువంటి ప్రదర్శనకు గాను మాదిగ కళామండలి గ్రామ కమిటీ ఎన్నుకున్నారు గ్రామ గౌరవ అధ్యక్షులుగా బొంకూరి కొమురయ్య అడ్డూరి కొమురయ్య బొంకూరి సుధాకర్ అధ్యక్షులుగా బొంకూరి ఐలయ్య ఉపాధ్యక్షులుగా అడ్డూరి రమేష్ ప్రధాన కార్యదర్శిగా చిలుముల నరేష్ సహాయ కార్యదర్శిగా చుంచు ప్రవీణ్ కోశాధికారిగా చిలుముల రమేష్ క్యాషియర్ గా ప్రశాంత్ కార్యవర్గ సభ్యులుగా బొంకూరి రమేష్ మైస శ్రీనివాస్ అడ్డూరి సుధాకర్ మైస పవన్ చిలుముల వినోద్ బొంకురి ఎల్లయ్య అడ్డూరి నవీన్ మైస శ్రీకాంత్ బొంకురి అనిల్ బొంకురి ఆనంద్ అడ్డూరి శ్రీకాంత్ బొంకురి అరుణ్ బొంకురి పెద్ద ఐలయ్య లను ఎన్నుకోవడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ ప్రధాన కార్యదర్శి అనిల్ మాదిగ వినోద్ మాదిగ బొంకూరి ఆనంద్ బొంకూరి ప్రశాంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అభినవ ఇందిర గాంధీ (ప్రియాంక గాంధీ) జన్మదిన వేడుకలు

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 12

మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు వాయినాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్(బక్కి)మాట్లాడుతూ త్యాగాలకు పుట్టినిల్లు దేశ స్వతంత్రం కోసం ప్రాణాలను పణంగా పెట్టినటువంటి నెహ్రూ కుటుంబంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ కుమార్తె నాయనమ్మ రూపంలో పుట్టినటువంటి ధైర్యశాలి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ఎంపీ ప్రియాంక గాంధీ అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సంతాజీ, గ్రామ అధ్యక్షులు శీలం అనిల్ సీనియర్ నాయకులు వెంకటేష్, రమేష్ బాబు, బొంకురి ఐలయ్య, సారయ్య, జగన్ యాదగిరి,సిద్దిపేట జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి దాట్ల ప్రవీణ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శులు, శనిగరపు సాహు, పంజలా అభిలాష్, మండల యూత్ ఉప అధ్యక్షులు, భీంరాజ్, మాణికిరణ్, మాజీ మండల యూత్ అధ్యక్షులు హింగే శ్రీకాంత్ యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మండ సుమన్ గౌడ్. ,వినయ్, వెంకట్, ప్రదీప్, కళ్యాణ్, నితిన్, రానప్రతాప్, రవి, సందీప్, ప్రశాంత్, చింటు, బలరాం,ప్రణయ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో మానసిక విద్యార్థులు ముందడుగు వేయాలి

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సతీమణి జ్యోతి ప్రసన్న సహకారంతో సోలిడార్ మూగ చెవిటి పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ

కృతజ్ఞతలు తెలియజేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర అధ్యక్షులు కూరెళ్ళ కృష్ణమాచారి

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సతీమణి జ్యోతి ప్రసన్న సహకారంతో అందించిన స్వీట్స్ ను కొండమల్లేపల్లి లోని సోలిడార్ ముగా చెవిటి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ కూరేళ్ల కృష్ణ మాచారి మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలు నాయక్ సతీ మణి స్వీట్లు అందజేయడం గొప్ప విషయమని

ఎమ్మెల్యే సతీ మణికి జ్యోతి ప్రసన్న కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అంగ వైకల్యం చదువుకో అడ్డు కాకూడదని ఆత్మస్థైర్యంతో సమానంగా అందరితో పోటీపడి విజయం సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కూరేళ్ల కృష్ణమాచారి ,ప్రధాన కార్యదర్శి మాకం మహేష్, పాస్ట్ ప్రెసిడెంట్ అంకం చంద్రమౌళి, పాఠశాల నిర్వాహకులు సురేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

మల్కాజిగిరి నీలగిరి వార్త ప్రతినిధి

స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా, వివేకానంద రైసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వీధి నెంబర్ 28 లో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమ్మరి రాజు మాట్లాడుతూ వివేకానందుడు ప్రతి ఒక్క యువకుడికి స్ఫూర్తి అని, యువకులు తమ కలలను సహకారం చేసుకోవడానికి వారి శక్తిని వెలికి తీయాలని, రామకృష్ణ మఠాన్ని ఏర్పాటు చేసి మందలో ఒకరిలా కాకుండా వందలో ఒకరిలా ఉండడానికి ప్రయత్నం చేయాలని ఎన్నో సూక్తులతో యువకులలో ప్రేరేపించిన మహా పురుషుడు స్వామి వివేకానందాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద రైసింగ్ సొసైటీ ప్రతినిధులు ఆకాష్ , నితిన్ , లచ్చయ్య, దశరథ్, నర్సింగ్, గణేష్ , తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీ

హైమద్ గూడ నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివకుమార్

అహ్మద్ గూడ డబుల్ బెడ్రూమ్ ఫేజ్ 2లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని 23వ బ్లాక్ నుంచి 40వ బ్లాక్ మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో 30వ బ్లాక్ 602కి చెందిన త్రివేణి మొదటి బహుమతి గెలుపొందింది. కీసర ఏ ఎస్సై వెంకటేశం, నాగయ్యపల్లి శ్రీనివాస్, సుజాత చేతులమీదుగా విజేతలకు పురస్కారాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని బ్లాకుల అధ్యక్షులు కార్యదర్శులు మరియు అన్ని బ్లాక్ ల ఇన్చార్జులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగ పంటల పండుగ.. సంక్రాంతి పండుగ వెనుక సైన్స్

సంక్రాంతి సౌర కుటుంబంలో జరిగే ఒక మార్పు ఓదెల చంద్రమౌళి.సైన్స్ టీచర్

కూకట్ పల్లి జనవరి 12 నీలగిరి వార్త

భారతదేశ పండుగలు ప్రపంచ సంక్షేమం కోసమే ఇది ప్రకృతి,భౌగోళిక ,ఖగోళ ఆరోగ్య , శాస్త్రాల ఆధారంగా ఏర్పడిన పండుగ భారతీయ సంస్కృతిని పాటిస్తేనే మన భూమిని మరికొన్ని సంవత్సరాలు బ్రతికించగలుగుతాం అనేది నిజం.ఈ జగత్తుకు కనిపించే దేవుడు ఆ సూర్యభగవానుడు ఆ సూర్య గమనాన్ని అనుసరించి జరుపుకునేటువంటి విజ్ఞానదాయకమైనటువంటి పండిగే సంక్రాంతి పండుగ.

సూర్య నమస్కారం అనుసరించి చేసేటువంటి పండుగ...

సంక్రాంతి సాధారణంగా జనవరి 14 లేదా 15వ తేదీలలో జరుపుకుంటారు. ఈ సమయంలో సూర్యుడు మకర రాశి లో ప్రవేశిస్తాడు .అంటే సూర్యుడు ఈరోజు నుండి ఉత్తరం వైపుకు తిరగడం ప్రారంభిస్తాడు అంటే సూర్యుడు ఆరు నెలలు దక్షిణం వైపు మరియు ఆరు నెలలు ఉత్తరం వైపు డిసెంబర్ 21 నుండి జూన్ 21 వరకు ప్రయాణం చేస్తాడు.

జూన్ 22 నుండి డిసెంబర్ 20 వరకు దక్షిణం వైపు ప్రయాణం చేయడాన్ని దేవతలకు ఒక రాత్రిగా భావిస్తారు. ఉత్తరం వైపుకు ప్రయాణం చేయడాన్ని దేవతలకు ఒక పగలుగా భావిస్తారు అంటే రాత్రి నుండి పగలుకు మనం చేరుకున్నాం. కాబట్టి ఇక సంతోషాలకు అవధులు లేవు అని ఒక శుభ సూచకం. సంక్రాంతిని ముఖ్యంగా మూడు రోజులు జరుపుకుంటారు. అందులో మొదటి రోజున భోగి అని పిలుస్తారు.

భోగిమంటలతో సమాజంలోని అజ్ఞానం తొలగించి విజ్ఞాన నింపే పండుగ...

భోగి అనగా సుఖం భోగం అని అర్థం. భోగి మంటలు ఆవు పేడతో చేసిన పిడకలు ఆవు నెయ్యి మామిడి చెట్టు కొమ్మలు ఇలా ఎన్నో ఔషధ గుణాలు కలిగినటువంటి పదార్థాలను ఈ భోగి మంటల్లో ఉపయోగిస్తారు. దీనివల్ల ధనుర్మాసంలో వచ్చే క్రిములు కీటకాలు చెడును చేసేటువంటి వైరస్ బ్యాక్టీరియా చనిపోతుంది. అదే విధంగా గాలిని శుద్ధి చేస్తుంది. సాధారణంగా ఈ మాసంలో శ్వాస సంబంధ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఈ మంటలు వెచ్చదనానికి ఆ వైరస్ కాస్త చనిపోతుంది.

కానీ నేడు ప్లాస్టిక్ వ్యర్థాలను, కవర్లను బట్టలను కాల్చడం వల్ల వాతావరణానికి హాని జరుగుతుంది తప్ప దీని వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు.. భోగి మంటల్లో మనం చూడాల్సిన నిజం ఏంటంటే మనిషిలో ఉండేటువంటి చెడు అలవాట్లను వదులుకుంటూ మంచి అలవాట్లను ఉంచుకోవాలని చెప్పేటువంటిఒకపండగ .

గొబ్బెమ్మలు పర్యావరణాన్ని పరిస్థితి చేసే దివ్య ఔషధం

అదే విధంగా సంక్రాంతి రోజు ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలను ఇంటి గుమ్మము ముందు వాకిళ్లలో , ముగ్గుల మధ్యలో ఉంచుతారు. దీని వలన సైన్స్ ప్రకారము ఆవు పేడ కానీ మూత్రం గానీ ఎన్నో ఔషధ గుణాలు కలిగి ఉన్నాయని నేటి పరిశోధనల తెలియజేస్తున్నాయి. దీనివల్ల ఇంట్లోకి క్రిములు రాకుండా కాపాడగలుగుతుంది. అంతేకాకుండా సంక్రాంతి సమయంలో ముగ్గులలో బియ్యపు పిండితో చేయడం వల్ల పక్షులు చీమలు ఎన్నో రకాల జీవజాతులు వాటిని తిని జీవిస్తాయి దానికోసం మనము ఈ విధంగా పండుగను ముగ్గులతో అలంకరించుకుంటూ ఉంటారు.

సంక్రాంతి అంటే సకల పంటలు చేతికొచ్చే పండుగ...

భారతదేశం ఒక వ్యవసాయ దేశం వ్యవసాయం చేసే రైతు చల్లగా ఉన్నప్పుడే దేశం సమాజం సుభిక్షంగా ఉంటుంది. అప్పుడే దేశం

అభివృద్ధి చెందుతుంది. ఈ సంక్రాంతి పండుగ రోజున రైతులు పండించిన పంటలన్నీ చేతికి వస్తాయి. ఆరు కాలం రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసి ఆ పనికి ఫలితంగా చేతికి వచ్చిన పంటను చూసి మురిసిపోతూ ఉంటారు రైతులు. కాబట్టి వారు ఎంతో సుఖసంతోషాలతో ఈ పండుగను జరుపుకుంటూ ఉంటారు.

కానీ నిజానికి ఈరోజు రైతు సుఖ సంతోషాలతో లేదు అనేది నిజం ఎన్నో ప్రకృతి వైపరీత్యాలు వాతావరణ మార్పులవలన రైతులు పండించిన పంట చర్యలు దిగుబడి రాక ఎన్నో అష్ట కష్టాలు పడుతూ జీవనాన్ని సాగిస్తున్నారు.

సంక్రాంతి అంటే సకల పంటలు చేతికొచ్చే పండుగ

సంక్రాంతి పండుగ కేవలం భౌగోళిక ఖగోళ మార్పులకే కాదు మార్పుల్లో వచ్చినటువంటి ఎన్ని రకాల క్రిమి కీటకాలను వైరస్లను ఎదుర్కునేందుకు మనల్ని సన్నద్ధం చేసేందుకు ఈ పండుగలోని ఆచారాలు సృష్టించబడ్డాయి. గొబ్బెమ్మలు పెట్టడం కానీ పిండితో ముగ్గులు వేయడం కానీ ఆరోగ్యం కోసం గాలిపటాలు ఎగరవేయటం వల్ల ఎండలో కాసేపు గడిపి ఎంతో ఆరోగ్యాన్ని పొందవచ్చు అని అదేవిధంగా భోగిమంటలతో వాతావరణాన్ని శుద్ధి చేయడమే కాకుండా మన ఆరోగ్యాన్ని ప్రసాదించే విధంగా ఈ సంస్కృతిని మనం పూర్వీకులు మనకు అందించార అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.మనందరం మన సంస్కృతిని పాటిద్దాం మన భూమిని రక్షిద్దాం.అని ఓదెల చంద్రమౌళి అన్నారు.

హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 12):

భువనగిరి లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చేసిన దాడిని నిరసిస్తూ అదివారం హయత్ నగర్ లో ధర్నా చేస్తున్న హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, ప్రదాన కార్యదర్శి యానాల కృష్ణా రెడ్డి, మాజీ అధ్యక్షులు గుడాల మల్లేష్, నాయకులు పారంద రమేష్, ఇంద్రకరణ్ రెడ్డి ,మదు ముదిరాజ్, వెంకటేశ్వర్లు లను అరెస్ట్ చేసిన పోలీసులు.

యువత చదువుతోపాటు క్రీడారంగంలోనూ నైపుణ్యం పెంపొందించుకోవాలి

చిలుక మధుసూదన్ రెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్ నీలగిరి వార్త (జనవరి 12):
అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలను జనవరి 12 శ్రీ స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకొని ఆనాజ్ పూర్ ప్రీమియం లీగ్ సీజన్ – 10... అనాజ్ పూర్ పాటి ప్రీమియర్ లీగ్ సీజన్–7..మరియు జూనియర్ నవోదయ యువజన సంఘం ఏర్పాటు చేసిన పలు క్రికెట్ టోర్నమెంట్లను ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు..పలు యువజన సంఘాల సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీం స్పాన్సర్స్ తో పాటు క్రీడాకారులు నిర్వాహకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వివేకానంద మొబైల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు

దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ పట్టణంలోని వివేకానంద మొబైల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని పురస్కరించుకొని జయంతి వేడుకలను అధ్యక్షులు నీల సుమన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మొబైల్స్ అసోసియేషన్స్ గౌరవ అధ్యక్షులు ముసిని సత్యం మాట్లాడుతూ భారత జాతిని మేల్కొల్పిన వైతాళికులు హైందవ ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచాగ్రాన నిలిపిన ధార్మికులు కాయం నిండా దేశభక్తిని నింపుకొని, కర్మాచరణమే ధ్యేయంగా నడిచిన చైతన్య శీలి దేశమే దేహంగా జీవించిన మహర్షి తన వాగ్ధాటితో ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకున్న దేవర్షి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆమహనీయుడికి నమస్సుమాంజలులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గోసుల వెంకట్, ప్రధాన కార్యదర్శి గుర్రం రామకృష్ణ, గౌరవ అధ్యక్షులు విజయాల రవికుమార్, సముద్రాల శ్రీనివాసులు ,గౌరవ సలహాదారులు భాస్కర్, ముసిని అంజిబాబు, ఉపాధ్యక్షులు వినోద్, నేనావత్ కిషన్ ,నోముల మహేష్ ,ప్రవీణ్, సురేష్, ప్రశాంత్, గోపి, శ్రీధర్, రవి, గణేష్, నవీన్ ,పాండు, ఇతరులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు

చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన లయన్స్ క్లబ్ పాఠకులకు పండ్లు పంపిణీ

దేవరకొండ నీలగిరి వార్త
యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తిదాయకమైన మహనీయుడని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. వివేకానంద జయంతిని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని శాఖ గ్రేడ్ 2 గ్రంథాలయంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయంలోని పాఠకులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ వివేకానందుని యొక్క ఆశయాలను సాధించడం కోసం యువత ముందుకు రావాలని దేశ అభివృద్ధిలో యువత పాత్ర ఉందని యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన గొప్పని మహనీయుడు స్వామి వివేకానంద అని తెలిపారు. ఆయన యొక్క చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, ఎం జె ఎఫ్ లయన్ గాజుల రాజేష్, వనం శ్రీనివాసులు, గోవిందు కొండయ్య ,లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ఫాస్ట్ ప్రెసిడెంట్ గాజుల ఉషారాణి, గాజుల శ్రావణ వీణ, అభినయ్, ముసిని అంజన్ ,లైబ్రరీ అసిస్టెంట్ శారద పున్న బిక్షమయ్య, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరంభ టౌన్షిప్ కాలనీవాసులకు అండగా ఉంటా

శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

మౌలిక సదుపాయాల కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తా.. కార్పొరేటర్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త
శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆరంభ టౌన్షిప్ లో ఇటీవల జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ వారు కార్పొరేటర్ వార్డ్ కార్యాలయంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్పొరేటర్ మాట్లాడుతూ..అసోసియేషన్ సభ్యులను ఉద్దేశించి నూతనంగా ప్రెసిడెంట్ గా ఎన్నికైన లక్ష్మయ్య, వైస్ ప్రెసిడెంట్ గా సత్యనారాయణ మరియు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఐక్యమత్యంతో ఉంటూ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, అప్పుడే ఆరంభ టౌన్షిప్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జవాబుదారీగా పని చేస్తున్నట్లు తెలిపారు. అసోసియేషన్ వారి విజ్ఞప్తి మేరకు పారిశుధ్యం, తదితర డిమాండ్ లను కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వారు సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఆరంభ టౌన్షిప్ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరంభ టౌన్షిప్ ప్రెసిడెంట్ లక్ష్మయ్య, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్, జాయింట్ సెక్రటరీ సుధా, ట్రెజరర్ రాజేంద్ర ప్రసాద్, జాయింట్ ట్రెజరర్ రాజీవ్ కుమార్, కాంచన కృష్ణ, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పిజెఆర్ - కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త
శేరిలింగంపల్లి డివిజన్‌లోగల పాపిరెడ్డి నగర్‌లో మహనీయులు పి జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పిజెఆర్ కార్మిక నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పనిచేశారని అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి అనునిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు పిజెఆర్ గారని, దానికి తోడు తన రాజకీయ జీవితం ఎందరికో ఆదర్శంగా నిలిచిందని నిరుపేదలకు కూడు, గూడు ఎంత అవసరమో గుర్తించి పాపిరెడ్డి నగర్ లో కూడు, గూడు కల్పించిన మహనీయుడని కొనియాడుతూ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వారి సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పాపిరెడ్డి నగర్ లో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, కే రమేష్, గోపాల్ యాదవ్, బస్వరాజ్, ఎస్ పి రెడ్డి, ఎం కొండల్ రెడ్డి, కుమార్, కుటుంబ రావు, సైదులు కాశీనాథ్, దానయ్య, అనిల్ ఎస్ఎఫ్ఎ నాగేశప్ప, లక్ష్మి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయం

ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోండి. పి ఏ సి చైర్మన్ గాంధీ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త
తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయుడబ్ల్యూజే – ఐజేయులి) మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుస్రుత్ పర్యవేక్షణలో వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో గల బండారు ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన ఉచిత గుండె సంబంధిత వైద్య శిబిరాన్ని గౌరవ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .
ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో చాలామంది జర్నలిస్టు సోదరులు వృత్తి పరమైన ఒత్తిడిలకు లోనై గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు... దీన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయుడబ్ల్యూజే – ఐజేయు) మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉచిత గుండె సంబంధిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయం అని , ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుస్రుత్ పర్యవేక్షణలో ఉచితంగా ఈ సి జీ , 2%ఎ ఈ సి ఓ , ఆర్ బి సి లతోపాటు అవసరమైన మరిన్ని పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది అని , జర్నలిస్టు మిత్రులు ఈ చక్కటి సదవకాశం ను సద్వినియోగం చేసుకోవలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.
పాత్రికేయ వృత్తి చాలా గొప్పది అని సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని, సమాచారంను ప్రజలకు చేరవేసే వారధిగా పనిచేస్తారు అని,సమాజం బాగు కోసం వారి జీవితాలను పణంగా పెట్టి నిత్యం వార్తల సేకరణలో బిజీ జీవితం గడుపుతూ ఆరోగ్యం ను కూడా పట్టించుకోకుండా పనిచేస్తున్న పాత్రికేయ మిత్రులకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతగానో తోడ్పడతాయి అని ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులను డాక్టర్లను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అని పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయుడబ్ల్యూజే – ఐజేయు) మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షులు గడ్డ మీది బాలరాజు, పరమేష్, కరీం, గంగరాజు, రాహుల్ ప్రదీప్,క్రాంతి, జయకుమార్, నజీర్, నాగరాజు పాత్రికేయ మిత్రులు, నాయకులు సంజీవ రెడ్డి, నాయినేని చంద్రకాంత్ రావు, పురెందర్ రెడ్డి, శ్రీనివాసు రెడ్డి, రాము ,మున్నా తదితరులు పాల్గొన్నారు.

భూమి లేని వ్యవసాయ కార్మికులకి అందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి

నీలగిరి వార్త గరిడేపల్లి
గరిడేపల్లి అబ్బిరెడ్డిగూడెం సుభాష్ నగర్ లక్ష్మీపురం గ్రామాల భూమిలేని వ్యవసాయ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్కె కె యాకూబ్ మాట్లాడుతూ భూమి లేని వ్యవసాయ కార్మికులందరికీ సంవత్సరానికి 12000 ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇస్తానని హామీ ఇచ్చి సంవత్సరం దాటిందని వెంటనే దీని అమలు చేయాలని యాకూబ్ కోరారుల ఎంపిక చేయటం కోసం గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామసభల ద్వారా లబ్ధిదారుల్ని ఎంపిక చేయాలని అఖిలపక్షాన్ని పిలిచి విధివిధానాలు రూపొందించాలని అన్నారు నూటికి 70 శాతం మంది ప్రజలు భూమి లేక రెక్కల పై ఆధారపడుతున్నారని అన్నారు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం మూడున్నర ఎకరాలు ఇస్తారని హామీ ఇచ్చి అది అమలు చేయలేదని కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను లెక్క తీసి పేదలకు పంచాలని అన్నారు అప్పటి ప్రభుత్వ లెక్కల ప్రకారం 26 లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు మిగులు ఉన్నాయని సమగ్ర సర్వేలో తేలిందని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా భూమిలేని పేద ప్రజలు 10 లక్షల మందే ఉన్నారని ఆ లెక్కల ప్రకారం ఇంకా మిగిలిపోయిన ఉంటుంది కాబట్టి ఆ ప్రభుత్వం ఇచ్చిన హామీని ఈ ప్రభుత్వం అమలు చేయాలని ఆర్థికంగా ఎస్సై కార్మికులు బలపడితే రాష్ట్రం ఇచ్చిన హామీని అమలు చేయాలని నిరుద్యోగ భృతి కూడా ఇవ్వాలని నూతన పెన్షన్లు మంజూరు చేయాలని యాకూబ్ డిమాండ్ చేశారు గోలి నాగమణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లచ్చిమల పెంటమ్మ పాపమ్మ ఆ మద్వి గోడ కుమారి నిమ్మల శీను బండ్ల సైదులు కొదమగుండ్ల సునీత గోవాడ స్వాతి చిలుక బంగారమ్మ గుణగంటి సైదమ్మ జటావత్ కుమారి లచ్చిమల్ల ప్రియాంక లచ్చిమల్ల సోమ అమీనా చైనా పాల్గొన్నారు.

శివాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

నీలగిరి వార్త గరిడేపల్లి
మండల పరిధిలోని కీతవారిగూడెం శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయ 16వ అధ్యక్షులుగా జుట్టు కొండ చంద్రయ్య ఉపాధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శిగా తోడుపునూరి కృష్ణమూర్తి, గౌరవ అధ్యక్షులు పాలెల్లి సూరయ్య, కార్యదర్శి కీత శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మేళ్లచెరువు రామమూర్తి, ముఖ్య సలహాదారులుగా రాయప్రోలు శ్రీరామయ్య శర్మ, కార్యనిర్వాహ సభ్యులుగా స్థల దాత కీతకోటయ్య, ఓరుగంటి వెంకటరమణ ,రావుల రామయ్య, తుమ్మల వెంకటేశ్వర్లు, మైలారిశెట్టి భద్రయ్య, గుండు సైదయ్య ,రేఖ సోమయ్య, రుద్ర వెంకటేశ్వర్లు, కొంగరి శ్రీనివాస్, బాల్దూరి అంజయ్య, చింతకాయల శ్రీనివాస్, ఉద్దేజు మణిశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికై నేడు ప్రమాణ స్వీకార చేయడం జరిగింది నూతన అధ్యక్షులు జుట్టుకొండ చంద్రయ్య మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి దేవాలయంలో మరియు జరిగే వైదిక కార్యక్రమాలకు తన వంతుగా శ్రద్ధ భక్తులతో నిర్వహిస్తూ దేవాలయమును అభివృద్ధి పథంలో నడిపిస్తానని భక్తులకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తానని తెలియజేశారు.. ముందుగా దేవాల సభ్యులుగా ఉండి ఈ సంవత్సరం గతించిన చింతకాయల రామచంద్రయ్య ఉద్యోజ రమేష్ గారికి మౌనం పాటించారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కీత జ్యోతి రామారావు గ్రామ పెద్దలు మహిళలు ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గులు మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉంద్రుగొండ అభివృద్ధి కమిటీ చైర్మన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్

నీలగిరి వార్త, సూర్యాపేట:–
సంక్రాంతి ముగ్గులు మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉంద్రుగొండ అభివృద్ధి కమిటీ చైర్మన్, ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సంక్రాంతి ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగ అని ఆయన అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సూర్యాపేట పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్యాపేట పట్టణంలోని 33 వ వార్డులో డాక్టర్ రామ్మూర్తి యాదవ్ , ఆయన సతీమణి న్యాయవాది వూర గాయత్రి ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో వార్డుకు చెందిన మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా వూర గాయత్రి, చల్లా శ్రవతి, హైమ, కౌన్సిలర్ నామా అరుణ వ్యవహరించారు. మహిళలు వేసిన ముగ్గులలో మొదటి బహుమతి గా 5000/– విలువైన పట్టుచీర, రెండవ బహుమతి 3000/– పట్టు చీర, తృతీయ బహుమతి 2000/– విలువ గల పట్టుచీర ను డాక్టర్ రామ్మూర్తి గాయత్రి యాదవ్ కుమార్తె నేహ ఆధ్వర్యంలో బహుకరించారు. మిగిలిన విజేతలకు చల్లా శ్రవతి ఆధ్వర్యంలో బహుమతులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, కౌన్సిలర్ లు షఫి వుల్లా, వెలుగు వెంకన్న, గుడిపూడి వెంకటేశ్వర రావు, గట్టు శ్రీనివాస్, ఎడ్ల వీరమల్లు, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్, వల్దాసు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్
స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వివేకానంద విగ్రహం వద్ద వివేకానంద కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఉత్సవాలలో భాగంగా హుజూర్నగర్ మాజీ మున్సిపాలిటీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డి హాజరయ్యారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత యువతకు వివేకానందుడు ఆదర్శవంతుడు గా నిలిచాడు అని, వివేకానందుడి మాటల్లో చెప్పాలంటే ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం అని మహానుభావుడు సూచించాడని, ఆయన మాటల అనుసారం ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే అక్కడ యువత ఎంతైనా అవసరమని, యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అని, యువత చెడుదారులు పట్టకుండా, తాము పుట్టిన సమాజానికి సేవ చేయాలని తలంపుతో ముందుకు సాగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టడ్ కౌన్సిలర్ సులువ చంద్ర శేఖర్ , 18వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కుల మల్లయ్య యాదవ్, మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రవణ్ యాదవ్, పట్టణ టౌన్ యూత్ అధ్యక్షులు రేడపంగు రాము, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు కస్తాల సైదులు, యూత్ నాయకులు కస్తాల రవీందర్ , ఉండేటి కిషోర్ ,నాగన్న తదితరులు పాల్గొన్నారు..

వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

స్వామివివేకానంద 162 వ జయంతి వేడుకలు

ఏ ఆర్ ఎస్సై ఉపేందర్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 12

మునగాల: మండల పరిధిలోని,నరసింహులగూడెం గ్రామంలో ఆదివారం స్వామి వివేకానంద 162వ జయంతిని స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వివేకానంద యూత్ ఏడవ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ మేనిఫెస్టో విడుదల చేశారు. ఈసందర్భంగా స్వామివివేకానందయూత్ వ్యవ స్థాపక అధ్యక్షులు పెద్ది నాగరాజు గౌడ్ మాట్లాడుతూ, భారతదేశ అవునత్యాన్ని ,మరియు భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు తెలియజేసిన స్వామి వివేకానంద మన దేశంలో పుట్టడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామానికి చెందిన ఏఆర్ ఎస్సై ఉయ్యాల ఉపేందర్ మాట్లాడుతూ,ప్రపంచ దేశాల్లో భారత దేశ ఔన్నత్యాన్ని, సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పిన మహనీయుడు వివేకానందుడు అని అన్నారు. ఆయన బోధనలు నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని చెప్పారు. యువత వల్లే భారతదేశం శక్తివంతమైన దేశంగా ఎదిగిందన్నారు.చెడు మార్గాలకు దూరంగా మెలుగుతూ యువత రాబోయే తరానికి మార్గదర్శకంగా నిలవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రధాన సలహాదారు మాజీ యూత్ అధ్యక్షులు తొండల.శ్రీకాంత్, గ్రామ యువ నాయకులు మెంటేబోయిన.కృష్ణ ,మాజీ అధ్యక్షులు,ముసుకు రాజేష్, అధ్యక్షులు మజీద్, ఉపాధ్యక్షులు ముసుకుఫణిందర్, మూసుకు అనిల్,ఉయ్యాల ఉమేష్, అభిలాష్, దోర్ల మహేష్, వినయ్, పెద్ది సంపత్, పెద్ది భీముడు, పెద్ది సురేష్, చింతలపాటి అనిల్, కొప్పెర క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు దేశానికే ఆదర్శం

18 సంవత్సరాల నుండి రక్తదానంలో సేవలు చేయడం అభినందనీయం..

కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహ 18 వ సంవత్సర వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007వ సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగిందని 17 సంవత్సరాల నుండి 25 యూనిట్ల రక్తాన్ని,తలసేమియా చిన్నారుల కోసం 4500 ల యూనిట్ల రక్తాన్ని,కరోనా వ్యాధి సమయంలో 100 యూనిట్ల ప్లాస్మాను,250 కి పైగా రక్తదాన శిబిరాలను,ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకారాన్ని అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డికి రక్తదాతలందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్త కొరత లేని సమాజాన్ని తయారు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు దేశానికి ఆదర్శమని ఇంతమంది రక్తదాతలు ఉండడం కామారెడ్డికే గర్వకారణం అని అన్నారు. అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్తదాతలకు పాత్రికేయ మిత్రులకు పురస్కారాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద, సిఎంఎస్ గ్రూప్ ఆఫ్ ఫ్రైమ్స్ చైర్మన్ చిలువేరి మారుతి మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు అభినందనీయమని,రక్తదానానికి ముందుకు వస్తున్న రక్తదాతలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని అన్నారు భవిష్యత్తులో రక్తదాన శిబిరాలను నిర్వహణకు కృషి చేస్తారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్కే విద్యాసంస్థల చైర్మన్ జైపాల్ రెడ్డి, శ్లోక పాఠశాల కరస్పాండెంట్ జాలిగామ శ్రీకాంత్,కామారెడ్డి రక్తదాతల సమూహ సభ్యులు డాక్టర్ వేదప్రకాష్,గంప ప్రసాద్ జమీల్ హైమద్,ఎర్రం చంద్రశేఖర్, వెంకటరమణ, సాయి, అంజల్ రెడ్డి, సుధాకర్, నరేందర్ గౌడ్, రోశయ్య లు పాల్గొనడం జరిగింది.

వాలీబాల్ టోర్నమెంట్‌ని ప్రారంభించిన మండల అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

యువజన దినోత్సవం పురస్కరించుకొని పోటీలు ప్రారంభించిన లోకసాని కృష్ణ

నేరడుగొమ్ము దేవరకొండ నీలగిరి వార్త

నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో వాలీబాల్ టోర్నమెంట్ ను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ యువ దినోత్సవం సందర్భంగా ఈ యొక్క టోర్నమెంట్ ఏర్పాటు చేయడం సంతోష దాయకమని వివేకానందుని స్ఫూర్తితో ముందుకు పోవాలని క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని తెలిపారు.ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో ఆడాలని అన్నారు. మొదటి బహుమతి 5016, రెండవ బహుమతి 2516, మూడవ బహుమతి 1516. మొదటి బహుమతి దాత కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య అని ఆర్గనైజర్స్ తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు లోకసాని కృష్ణయ్య,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం ఆంజనేయులు యాదవ్, న్యూస్ టు డే యూ ట్యూబ్ ఛానెల్ హరీష్,సూర్య రిపోర్టర్ బెజవాడ శంకర్ గౌడ్,మాజీ ఎంపీటీసీ మురళీ కృష్ణ,మాజీ సర్పంచ్ పంబల అంజయ్య, పంబల పర్వతాలు,ఎల్లయ్య, వాలీబాల్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ చంద్రశేఖర్ గౌడ్, సిద్ధు, వీరేందర్, వాసుదేవ్, భాను, విజేయుడు, నాగరాజు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

33వ వార్డులో నాయకులు మీలా వంశీ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని 33వ వార్డు యువ నాయకులు మీలా వంశీ స్వాతి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 33వ వార్డు గణేష్ చౌరస్తాలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు మీలా వంశీ స్వాతి సౌజన్యంతో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన పలువురు వార్డు ప్రముఖులు మాట్లాడుతూ కనుమరుగైపోతున్న వివిధ పండుగల విశిష్టతను, మన సాంప్రదాయాలను ముందు తరం వారికి అందించాలని అన్నారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే రోజును ప్రజలు మకర సంక్రాంతి గా జరుపుకుంటారని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు విశిష్టతను తెలిపేలా ముగ్గుల పోటీలను నిర్వహించటం అభినందనీయమని అన్నారు. అనంతరం నాయకులు మీలా వంశీ మాట్లాడుతూ వార్డులో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలు, సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తనను రాబోయే మున్సిపల్ ఎన్నికలలో మున్సిపల్ కౌన్సిలర్ గా గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు.

సంక్రాంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పెద్దిరెడ్డి భారతి, చల్లా భారతి, పద్మలీలలు వ్యవహరించారు. పోటీల అనంతరం ప్రథమ బహుమతి విజేత కళ్యాణి,ద్వితీయ బహుమతి పావని,తృతీయ బహుమతి శ్రీదేవి గెలుపొందారు. విజేతలకు చీరెలు బహుమతిగా అందజేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతిని అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు కొండపల్లి సాగర్ రెడ్డి, పెద్దిరెడ్డి రాజా, ఇండ్ల ధనమూర్తి, గుడిపూడి వెంకటేశ్వర రావు,దండ రవి, నర్సి రెడ్డి, చారి, శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వార్డు మహిళలు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతి వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు , కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికిపూలమాలవేసిఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశ ఔన్నత్యాన్ని భారతీయ సంస్కృతి సంప్రదాయాలను అమెరికాలోని చికాగో సర్వమానవాళి సమావేశంలో ప్రపంచానికి చాటి, సింహ గర్జన చేసి, యువత కు స్ఫూర్తిగా నిలిచారని, వారి వారి స్ఫూర్తిని కొనసాగించాలని, వారి అడుగుజాడల్లో బడుగు బలహీన వర్గాలు నడువాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా ఇన్చార్జి కాముని సుదర్శన్ నేత, ప్రెసిడెంట్ చింతల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెర రాజయ్య,జిల్లా కార్యదర్శి సూర్య మల్లేష్, తెలంగాణా అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విట్టల్, అధ్యాపకుల సంఘం కామారెడ్డి జిల్లా ఇన్చార్జి

అంబిర్ శ్రీనివాస్ రావు, అధ్యాపకులు శేఖర్, సంతోష్ పాపారావు బాబురావు, నర్సింలు, రాజు, రవి, బీసీ సంఘం జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి రాజేందర్, బీసీ సంఘం కామారెడ్డి టౌన్ నాయకులు అల్వాల గోపాల్ బాల నరసయ్య పెంటయ్య, నవీన్, కూచి పెంటయ్య, కళ మహేందర్, దినేష్, సంఘ గౌడ్ , యువకులు, తదితరులు పాల్గొన్నారు.

మాటలు కాదు ఆచరణలో చూపాలి

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుల గణన దేశానికి ఒక దిక్సూచి లా పనిచేసే సామాజిక న్యాయ సాధనలో ఒక గొప్ప సాధనంగా మారుతుందని అందరూ భావిస్తున్నారు. అయితే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపుతోందా లేదా మాటల వరకే పరిమితం చేస్తుందా? అనే అనుమానం బుద్ధిజీవుల ఆలోచనలో వ్యక్తం అవుతోంది. ఎందుకంటే రాబోయే టీచర్ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో అటు వరంగల్, నల్గొండ, ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఇటు కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అందరి విషయంలోను కూడా అన్ని పార్టీల నుండి ఆధిపత్య కులానికి చెందిన టువంటి వారి పేర్లు ప్రముఖంగా వినపడుతున్నాయి.

ఇక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక విషయంలోనూ కాంగ్రెస్ పార్టీ అదే తప్పును చేస్తుందా ? అని పట్టభద్రులు మేధావులు ఆసక్తిగా చూస్తున్నారు. విద్యను కార్పొరేటీకరించి పేదవారికి దూరం చేసిన వ్యాపారవేత్తలు లేదా ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడిపోయి రాజకీయ పునరావసం కోసం చూసే ఫక్తు రాజకీయ నాయకులు పేర్లతో పాటు విద్యావేత్త గత 18 సంవత్సరాలుగా ఇటు నిరుద్యోగుల పక్షాన మరియు ఒక ఉద్యోగిగా గత 16 సంవత్సరాలుగా ఉద్యోగుల పక్షాన అనేక కార్యక్రమాలు మరియు పోరాటాలు చేసిన నికార్సైన బీసీ బిడ్డ, తన మిగిలిన 19 సంవత్సరాల ఉద్యోగ జీవితాన్ని పట్టభద్రుల కోసం, మెరుగైన విద్యావ్యవస్థ కోసం తృణప్రాయంగా త్యాగం చేసిన సామాజిక కార్యకర్త ప్రసన్న హరికృష్ణ పేరును కాంగ్రెస్ అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది.

ముఖ్యమంత్రి ఆలోచన విధానంతో మేమెంతో మాకంత అనే నినాదంతో ఎన్నో ఏళ్ల నుంచి అన్యాయానికి గురవుతున్న



బీసీ బిడ్డలు ఏకమవుతున్న ఈ సందర్భంలో గత ఆరు నెలలుగా ఉమ్మడి నాలుగు జిల్లాల లోని పట్టభద్రులను, ఉద్యోగులను కలుస్తూ వారి సమస్యలను వింటూ వాటికి ప్రత్యామ్నాయ, పరిష్కార మార్గాలను వెతుకుతూ వారితో మమేకమై ఇప్పటికే వారి మనసులను గెలుచుకున్న లిఒక బీసీ బిడ్డగా మాత్రమే కాకుండా ఒక విద్యావేత్తగా పట్టభద్రుల సమాజం ప్రసన్న హరికృష్ణ ను గుర్తిస్తుంది.

కాంగ్రెస్ పార్టీ హయాంలో విద్య హక్కు చట్టం, బ్యాంకుల జాతీయకరణ, సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి ఎన్నో అంశాలు కాంగ్రెస్ పార్టీని పేద మరియు బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా మార్చింది.

ఈ నేపథ్యంలో ఒక బీసీ విద్యావేత్త అయిన ప్రసన్న హరికృష్ణకు పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి ఆదర్శాలలో మాత్రమే కాదు ఆచరణలో కూడా సామాజిక న్యాయాన్ని పాటిస్తామని, సేవా భావం కలిగిన యువకులను రాజకీయాలలోకి ఆహ్వానిస్తామనే బలమైన సందేశాన్ని ఇవ్వవలసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ భుజస్కందాల పైన ఉందని తెలంగాణ బీసీ మేధావుల ఫోరమ్ పేర్కొంది.

వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

జాయింట్ కలెక్టర్ పి రాంబాబు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని జాయింట్ కలెక్టర్ పి రాంబాబు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం మున్సిపాలిటీ కార్యాలయం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత వివేకానంద అడుగుజాడల్లో నడవాలని ఆయన మాటలే యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. యువత వివేకానందుని సందేశాలు విన్నంత మాత్రాన సరిపోదని వాటిని ఆచరించాలని తెలిపారు. విద్యార్థులు ధైర్యంగా ఉండి సంఘ సేవ చేయాలన్నారు. భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని వారిని ఉత్తేజితుల్ని చేయడం ద్వారానే జాతి భద్రంగా ఉంటుందని వివేకానందుడు ప్రవచించారని వారు గుర్తు చేశారు. సెలవు రోజుల్లో ఒక గంట పాటు విద్యార్థులను సమీకరించి వారిచే వివేకానందుడి గురించి మాట్లాడించాలని తద్వారా వ్యక్తిత్వ వికాసం తో పాటు సామాజిక పరిజ్ఞానం పెంపొందుతుందన్నారు. అనంతరం వివేకానందుడి వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, మున్సిపల్ చైర్మన్ పెరుమళ్ళ అన్నపూర్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, యువజన క్రీడ యోజన అధికారి రామ్ చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు అంగిరేకుల నాగార్జున, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కోశాధికారి పర్వతం శ్రీధర్, ఉపాధ్యక్షులు డాక్టర్ కర్ణాకర్ రెడ్డి, తళ్ళమల్ల హసేన్, చలమల నరసింహ, గజ్జల వెంకటరెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, గౌసుద్దిన్ , మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తన మద్దతు దారుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో తన మద్దతు దారుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ తిప్పపురం నుండి కోరుట్ల బస్టాండ్ వరకు వేములవాడ పుర వీదుల గుండా బీజేపీ కార్యకర్తలు నాయకులు కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సంటి మహేష్ రూరల్ అధ్యక్షులు పరమేష్ సగ్గు రాహుల్ బూర మనీష్ తడుక రాజు నేరెళ్ల సాయి జవ్వాజి శేఖర్ బిల్ల కృష్ణ మరియు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో పూల మాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త

స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం) సందర్భంగా బీజేపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.

ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండు లలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేశారని, రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశారని అన్నారు. నేటి యువత వివేకానంద ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, ఆయన చూపిన బాటలో నడిచి ఆయన సూక్తులను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక వివేకానంద జయంతి రోజున జాతీయ యువజన దినోత్సవం గా నిర్వహించుకుంటున్నమని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు భరత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీకాంత్, కౌన్సిలర్ నరేందర్, నాయకులు సంతోష్ రెడ్డి, వేణు, రాజు, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పరిసర ప్రాంతాలలో ఆధ్వాన్నంగా ఉన్న రోడ్లను మహాశివరాత్రి జాతరకు బాగుచేయాలి

రాజన్న అనుబంధ ఆలయాలను మెరుగు పరచాలి

పొలాస నరేందర్ మాజీ సర్పంచ్ మాజీ ధర్మకర్త

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్రం గల వేములవాడలో త్వరలో జరుగనున్న మహాశివరాత్రి జాతరకు తెలంగాణ రాష్ట్రము నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడ లక్షలాది మంది భక్తులు రాజన్న దర్శనం కొరకు విచ్చేయుదురు రాజన్న ఆలయ పరిసర ప్రాంతాలలో ఉన్న రోడ్లు చాల అధ్వాన్నంగా ఉండెను రొడ్లతో పాటుగా మురికి కాలువలు సరిగా లేకుండెను శానిటేషన్ కూడా చాల ఇబ్బంది కరంగా ఉండెను కనుక త్వరలో జరుగనున్న మహాశివరాత్రి జాతర వరకు రాజన్న ఆలయం పరిసరాల ప్రాంతంలో చెడిపోయిన రోడ్లను మురికి కాలువలను శానిటేషన్ ను మెరుగు పరచాలని ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు వేములవాడ తో పాటుగా జిల్లా కలెక్టర్ ని కోరుచున్నాను అలాగే మహాశివరాత్రి జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులలో వేలాది మంది భక్తులు రాజన్న అనుబంధ ఆలయాలు అయిన శ్రీ భీమేశ్వరాలయం శ్రీ బద్ది పోచమ్మ ఆలయం శ్రీ కేదారేశ్వర స్వామీ వారి ఆలయం మరియు శ్రీ నగరేశ్వర స్వామీ వారి ఆలయంతో పాటుగా నాంపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ వారి ఆలయాలతో పాటు తదితర అనుబంధ ఆలయాలను రిపేర్లు చేసి మెరుగు పరచాలని కోరుచున్నాను మహాశివరాత్రి జాతరకు పూర్తి స్థాయిలో ధర్మకర్తల మండలి వేయాలని వీలుకానిచో 6 మాసాలకు తగ్గకుండా రెనోవేశన్ కమిటీని నియమించాలని గౌరవ శాసన సభ్యులు ని జిల్లా కలెక్టర్ ని కోరుచున్నాను గత కొన్ని సంవత్సరాలనుండి ఆలయానికి పూర్తి స్థాయిలో ధర్మకర్తల మండలి లేకపోవడం వలన మరియు జాయింట్ కమీషనర్ క్యాడర్ గల ఆలయానికి తగిన అధికారులు లేకపోవడముతో ఆలయ అభివృద్ధి విషయంలో ఉద్యోగోల పలు సమస్యల పరిష్కారంలో స్వంత నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారు తరుచుగా ఆలయంలో పలు సమస్యలు ఏర్పడినప్పుడు సత్వరమే వాటి పరిష్కారం జరుగక జాప్యం వల్ల ఆలయ ప్రతిష్ట దెబ్బతినడం తో పాటుగా భక్తుల మనోభావాలు దెబ్బ తినుచుండెను కనీసం మహాశివరాత్రి జాతరకు వేసే రెనోవేశన్ కమిటీ కాల పరిధి 6 మాసాలకు తగ్గకుండా నియమిస్తే కొంత వరకు మహాశివరాత్రి జాతరకు భక్తుల కొరకు చేయు ఏర్పాట్లలో భాగస్వాములు కాగలుగుతారు అంతే కాకుండా మహాశివరాత్రి జాతర అనంతరం జరిగే శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి కళ్యాణం మరియు శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణం తదితర పండుగలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఏర్పాట్లు చేయుటలో రెనోవేసన్ ప్రతి సంవత్సరం మొక్కుబడిగా వారం రోజుల కొరకు రెనవేశన్ కమిటీ వేస్తున్నారు రెనేవేశన్ కమిటీ వచ్చేవరకే అధికారులు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. రెనేవేషన్ కమిటీ మొక్కుబడిగా వేసినట్లు అగుచుండెను మొక్కుబడిగా కాకుండా ముందుగానే కమిటీ వేయాలని 6 మాసాలకు తగ్గకుండా కమిటీ కి కాల పరిమితి ఉండాలని ఎమ్మెల్యేని జిల్లా కలెక్టర్ ని కోరుచున్నాను అని తెలిపారు.

ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి సంబరాలను జరుపుకోవాలి

ఇంట్లోని చిన్నపిల్లల విషయంలో జాగ్రత్తలు వహించాలి

మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం

అత్యవసర సమయాల్లో డయల్ 100కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించండి

వేములవాడ పరిధిలోని ప్రజలకు పట్టణ సిఐ వీర ప్రసాద్ సూచన

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

వేములవాడ పట్టణ పరిధిలోని ప్రజలందరూ పూర్తి భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని పట్టణ సిఐ వీర ప్రసాద్ సూచించారు ఈ మేరకు ఆదివారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. పండగ నేపథ్యంలో విద్యాసంస్థలకు వరుస సెలవులు ఇచ్చిన నేపథ్యంలో ఇంట్లోని చిన్నారులపై పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా పిల్లలు ఎక్కడికి వెళ్లరాదని ముఖ్యంగా చాలా ప్రాంతాల్లో చెరువులు కుంటలు చెరువులు బావులు ఇతర జలాశయాలు నిండుకుండలను తలపిస్తున్న తరుణంలో అటువైపు ఎవరు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. అట్లాగే తల్లిదండ్రులు మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వవద్దని ఎవరైనా అలా చేస్తే తల్లిదండ్రులతో పాటు వాహన యాజమానులపై సైతం చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. పండగానే కదా అని ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడపరాదని పండగ ముగిసే వరకు ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు పండగ పూట వేరే గ్రామాలకు పట్టణాలకు వెళ్ళే వారు దొంగతనాలను నివారించడంలో భాగంగా ఇంటికి పకడ్బందీగా తాళాలు వేసి వెళ్ళాలని వీలైతే సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని అన్నారు. ముఖ్యంగా సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడ ఎలాంటి ప్రమాదకర సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే డయల్ 100కి ఫోన్ చేయాలని లేదంటే సమీపంలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ప్రకటనలో పేర్కొన్నారు ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకొని ప్రజలందరూ బాగుండాలన్నదే పోలీస్ శాఖ ముఖ్య ఉద్దేశ్యమంటూ పట్టణ పరిధిలోని ప్రజలందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

వివేకానందుని ఆశయాలు రచనలు ప్రపంచ యువతకే ఆదర్శం: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ

కోడిమాల శ్రీనివాసరావు.ఏ వి వి జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వివేకానందుని జయంతి సందర్భంగా జాతీయ యువ దినోత్సవం ర్యాలీని కళాశాల నుండి పాపయ్యపేట్ చేమని వరకు నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమానికి స్థానిక మడ్డవాడ సిఐ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ పాల్గొని వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ వివేకానందుని ఆశయాలు మరియు రచనలు చదివి ఆయనను ఆదర్శంగా తీసుకొని లక్ష్యము పై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత కులము ,మతము, వర్గము ప్రాంతీయ తత్వాలను విలనాడి దేశాభివృద్ధి, సమాజ శ్రేయస్సు, సాంస్కృతి పరిరక్షణ మొదలగు వాటికి ప్రాధాన్యం నిశిస్తూ మారుతున్న సమాజానికి అనుగుణంగా సాంకేతిక విద్య తదితర అంశాలపై దృష్టి పెట్టి పోటీ ప్రపంచంలో ముందుండాలని తద్వారా భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రపం చం లోనే అతి గొప్ప దేశంగా మార్చే అవకాశం మీ చేతుల్లోనే ఉందని ప్రపంచం లో అత్యధిక యువత కలిగిన దేశముగా భారతదేశం ఉందని మీరు సన్మార్గంలో పయనించినట్లయితే 2047 వరకు ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానాన్ని ఆక్రమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పవన్ కళ్యాణ్ ,సంధ్య ,మన్విత, ప్రమోద్ కుమార్, ఫయాజ్, దేవి శ్రీ ప్రసాద్, సాకేత్, రాజ్ కుమార్ చిరంజీవ్నియి హర్షిత్ మరియు బేబీ శరణ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి విజ్ఞప్తి చేసిన బీఆర్ఎస్

పరిశీలన పునఃపరిశీలన చేయాలి — జంగిల్ రవీందర్ .

నిరాశతోనే కాంగ్రెస్ దాడులు — మేడిపల్లి సంపత్..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ కేంద్రంలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జంగిల్ రవేందర్, టీబిజికెఎస్ ఏరియా నాయకులు మేడిపల్లి సంపత్ లు మాట్లాడారు. ఇటీవల జరిగిన రెండు పడకల గదుల ఇళ్ల ఎంపికలో అర్హులైన పేదలను పక్కన పెట్టినట్లు ఆరోపించారు. ఎంపిక నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని కాంగ్రెస్ నాయకులు తమ చేతి వాటం చూపించారని తద్వారా అవకతవకలు జరిగాయని అర్పించారు. జిల్లా కలెక్టర్, ఆర్డీవో స్థాయి అధికారులు, ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామిల సమక్షంలో లబ్ధిదారుల ఎంపికపై పరిశీలన పున పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. నిరుపేదలకు తీరని అన్యాయం జరుగుతోందని అవసరమైతే నిరూపించేందుకు బీఆర్ఎస్ పార్టీ పేదల కోసం సిద్ధంగా ఉందని అన్నారు. స్థానికంగా కాంగ్రెస్ నాయకుల చేతివాటం ఎమ్మెల్యే లాంటి పెద్దలకు తెలియకపోవచ్చు అని నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పట్టణంలో కాంగ్రెస్ నాయకుల నడుమ చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో పోటాపోటీగా రహదారుల పై, ప్రమాదకరమైన మలుపుల వద్ద ఫ్లెక్సీల ఏర్పాటు చేయడం ప్రమాదాలకు పచ్చ జెండా ఊపినట్లు ఉందని ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడుతున్న మున్సిపల్ కమిషనర్ కనీసం స్పందించడం లేదని ఇది ముమ్మాటికీ బాధ్యతారాహిత్యం అని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ పై కాంగ్రెస్ పార్టీ కావాలని చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మడం లేదని ప్రజల్లో నమ్మకం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది మరచిపోయారని అన్నారు. ప్రజల నమ్మకం కోల్పోయిన కాంగ్రెస్ నిరాశతో గుండాలుగా మరి తమ పార్టీ కార్యాలయాల పై దాడులకు పాల్పడుతున్నారని ఇది ప్రజా స్వామ్యానికి పరాకాష్ట అని అన్నారు. ఈ సమావేశంలో ఒరుగొండ రాజశేఖర్, బడికెల సంపత్, శివ, కొంగల తిరుపతి రెడ్డి, బర్ల సదానందం, సూరిబాబు, అబ్బాస్, పల్లె నర్సింహులు, మేడిపల్లి మల్లేష్, రాజనర్సు, వీర రెడ్డి, అశోక్, ముస్తఫా, మజర్, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గేమ్ఛేంజర్ సినిమాలో నటుడు వారాల దేవయ్యకు సన్మానం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కళాకారుల ప్రధాన కార్యాలయంలో ప్రతిష్టాత్మక గేమ్ చేంజర్ సినిమాలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా మరియు దర్శకుడు శంకర్ ఆధ్వర్యంలో గేమ్ చేంజెర్ సినిమాలో నటించిన మన వేములవాడ కళా కారుడు జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య గేమ్ చేంజర్ సినిమాలో నటించి నందుకు గాను వారికి వేములవాడ జిల్లా కళాకారుల ప్రధాన కార్యాలయంలో ఘన సన్మానం ఏర్పాటు చేయనైనది ఇట్టి కార్యక్రమానికి ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి అధ్యక్షత వహించగా వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ ముఖ్యఅతిథిగా మరియు. ఉత్తర తెలంగాణ కన్వీనర్ బొడ్డు రాములు జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షులు బొజ్జ కనకయ్య జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు చామనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారాల దేవయ్యను ఘనంగా సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో మహాభారత కళాకారుల సంఘం అధ్యక్షులు నాయిని సత్యనారాయణ. బోయిన్పల్లి మండల అధ్యక్షులు మొగిలి లక్ష్మీరాజం చందుర్తి మండల కన్వీనర్ బుర్రి శంకరయ్య దొంగరి లక్ష్మీరాజం ఉపాధ్యక్షులు ఆడెపు చెందు నృత్య కళానికేతన అధ్యక్షులు మానువాడ లక్ష్మీనారాయణ జిల్లా సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాజేశం రాష్ట్ర కాంట్రాక్టర్ల సంఘం అధ్యక్షుడు దర్శనాల శంకరయ్య కోనమ్మ నాగరాజు కూర రమేష్ కోయినేని బాలయ్య బిల్లా వెంకట్ నరసయ్య చిలుముల రమేష్ ఎర్ర రవి రాజా వేములవాడ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బింగి శ్రీనివాస్ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ మాట్లాడుతూ కళాకారులు ఇలాగే వారాల దేవయ్య స్థాయికి ఎదగాలని కళాకారులకు కళాకారుల శ్రేయోభిలాషి స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారం మరియు నా సహకారం ఎల్లవేళలా ఉంటుందని మాట్లాడారు. సభా ధ్యక్షులు కళాతపస్వి పోశెట్టి మాట్లాడుతూ నా ఆత్మీయుడు సోదర సమానులు వారాల దేవయ్య సినిమాలో నటించడం నాకు గర్వకారణం కళాకారులందరూ కూడా ఇలాగే ఎదగడానికి ప్రయత్నం చేసి మన సంస్థకు మంచి పేరు తేవాలని కోరారు నాకు సహకరిస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కృతజ్ఞతలు వారాల దేవయ్య తెలియజేశారు కార్యక్రమంలో వరాల దేవయ్య ని ఘనంగా సన్మానించినందుకు మానువాడ లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు.

అట్టహాసంగా జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

స్వామీ వివేకానంద జయంతిని పురస్కరించుకొని తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక చైర్మన్,విశ్వ కళారత్న పోలోజు రాజకుమార్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని త్యాగరాజ గాన సభలో ఏర్పాటుచేసిన స్వామీ వివేకానంద జయంతి ఉత్సవాల కార్యక్రమానికి వరంగల్ కు చెందిన ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, విశ్వ కళావిరాట్ డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా శాంతి కృష్ణ మాట్లాడుతూ ప్రజాసేవనే పరమాత్ముని సేవగా భావించి నిస్సహాయులకు సహాయాన్ని అందజేయాలని స్వామీ వివేకానంద జాతీయ పురస్కార గ్రహీతలను కోరారు. ఘనమైన భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతుడు స్వామి వివేకానందుడని వారి మార్గాన్ని అనుసరించి మానవతా విలువల్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని కోరారు. వ్యవస్థాపక చైర్మన్, పోలోజు రాజకుమార్ మాట్లాడుతూ విభిన్న రంగాలలో,సమాజ సేవలో విశేష కృషి చేసిన వారిని గుర్తించి తెలుగు వెలుగు సాహితీ వేదిక తరపున పురస్కారాలను ప్రధానం చేస్తున్నామని, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.అతిథుల సమక్షంలో సరస్వతి మాత ఉపాసకులు డాక్టర్ దైవజ్ఞ శర్మ జ్యోతి ప్రజ్వలన గావించి ఉత్సవాలను ప్రారంభించి మాట్లాడారు.అనంతరం విభిన్న రంగాలలో విశేష కృషి చేసిన వారికి జాతీయ పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథిగా హాజరైన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ ను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పనపల్లి భాస్కరాచారి,ప్రఖ్యాత చిత్ర కళాకారుడు డాక్టర్ మండలి లక్ష్మణ బాబు,డాక్టర్ పోలోజు భాస్కరాచార్యులు,అమృత పూడి రేవతి,వివిధ రంగాలలో సామాజిక సేవలు అందిస్తున్న పలువురితో పాటు,పురస్కార గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి నగర్ కాలనీలో వివేకానందుని జన్మదిన వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ రంగశాయిపేట శ్రీ సాయి నగర్లో వివేకానంద జన్మదిన వేడుకలను బుల్లోజు కృష్ణమూర్తి, బోళ్ళ అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలనీ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వ్యవస్థాపక సభ్యులు మెంతుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాలనీ ఏర్పడిన తర్వాత కీర్తిశేషులు దాసి సాంబయ్య, బుల్లోజు కృష్ణమూర్తి స్వామి వివేకనంద విగ్రహాన్ని స్థాపించారని అన్నారు. వివేకానందునికి యువతతో చాలా లోతైన అనుబంధం ఉందని, అందుకే తన పుట్టినరోజు యువతకు అంకితం ఇస్తూ యువజన దినోత్సవంగా ఈ రోజున జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకుంటారు. యువతను సరైన మార్గంలో నడిపించేందుకు తను ఎన్నో విజయ రహస్యాలను అందరితోనూ పంచుకున్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలను అనుసరించిన వారి వ్యక్తిత్వాలు ఖచ్చితంగా మారుతాయని, ఈ సందర్భంగా వివేకానందుడు యువతకు ప్రేరణనిచ్చే సూక్తులు, స్ఫూర్తివంతమైన సందేశాలు ప్రతి ఒక్కరు ఒకరికితో మరొకరు చర్చించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పొడిశెట్టి శ్రీనివాసులు, అనుమాండ్ల రమేష్, కర్నె రవీందర్, ఎదిలాపురం నరసింహ చారి, పాక రమేష్ బాబు, గజ్జల సత్యనారాయణ, వెలిశాల శివకుమార్, ఎదలాపురం మురళి, కలకొండ శ్రీధర్, వాసం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆజం జాహి మిల్లు కార్మిక భవనం కూల్చివేసిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలనీ వామపక్ష ప్రజాసంఘాల డిమాండ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం రోజు మధ్యాహ్నం 12 గంటలకు కాశిబుగ్గలో ప్రైవేట్ కమిటీ హాల్లో వామపక్ష, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం న్యూ డెమోక్రసీ పార్టీ బాధ్యులు శ్రీ గంగుల దయాకర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో బి రమాదేవి టీపీఎఫ్ నాయకురాలు మాట్లాడుతూ ఆజం జాహి మిల్లు కార్మిక భవనమ్ కూల్చివేసిన ఓం నమశ్శివాయ, ఇంకా మిగతా బాధ్యులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో నర్ర ప్రతాప్ ఏం సి పి ఐ యు, జనగం కుమారస్వామి తెలంగాణ ప్రజాఫ్రంట్ అధ్యక్షులు దుస్స రవి సిపిఐ పార్టీ, ఇనుముల శ్రీనివాస్ ఆజం జాహి మిల్ కార్మిక యూనియన్ అధ్యక్షులు ఆరేల్లి కృష్ణ ఆజం జాహి మిల్లు ప్రధాన కార్యదర్శి, నున్న అప్పారావు న్యూ డెమోక్రసీ సిపిఐ ఎంఎల్ ,డాక్టర్ కొణతం కృష్ణ కాశీబుగ్గ జెఎసి కన్వీనర్, అక్కినపల్లి యాదగిరి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కాంపెల్లి ప్రవీణ్ పౌర హక్కుల సంఘం బాధ్యులు, కోడం కుమార్ విరసం, గద్దల శ్యామ్,గద్దల సంజీవ, గోషికొండ రవి ఆజం జాహి మిల్లు బదిలీ కార్మికులు, మా నాన్న ఆజం జాహి మిల్లు కార్మికుల బాధ్యులు ఆకిన వెంకటేశ్వర్లు ,గంజి సాంబయ్య వెంకటస్వామి చుంచు జగదీశ్వర్ ఉప్పలయ్య పాల్గొన్నారు.

కీ.శే.తుమ్మ శంకరయ్య నివాళులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పద్మశాలీల అభ్యున్నతి కోసం కీ.శే.తుమ్మ శంకరయ్య విశేష సేవలు అందించారని పద్మశాలి సంక్షేమ పరపతి సంఘం అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అన్నారు. ఆదివారం రోజున రంగసాయిపేట శంభునిపేట పద్మశాలి సంక్షేమ పరపతి సంఘం కార్యాలయంలో కార్యవర్గ కమిటీ సభ్యులు సంఘ గౌరవ అధ్యక్షులుగా వ్యవహరించిన కీ.శే. తుమ్మ శంకరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాప సంచకంగా 2 ని.లు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా పద్మశాలి సంక్షేమ పరపతి సంఘం అధ్యక్షులు గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ కీ.శే.తుమ్మ శంకరయ్యగారు పద్మశాలీల కష్టసుఖాలలో వారికి అండగా నిలుస్తూ వారి కుటుంబాలలో చిన్న చిన్న తగాదాలు వచ్చినా కూడా పరిష్కరించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈరోజు వారు మన మధ్యన లేకపోవడం తీరని లోటు అని, వారికి సంతపం ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నారని అన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి సంక్షేమ పరపతి సంఘం కార్యవర్గ కమిటీ సభ్యులతో పాటు సభ్యులందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల రాజేశ్వర్ రావు ఉపాధ్యక్షులు పసుపునూటి కోటేశ్వర్ గుండు శ్రీరంగం కోశాధికారి దేవులపల్లి ప్రభాకర్ సహాయ కార్యదర్శి కోమాకుల పూర్ణకుమార్ దేవులపల్లి సత్యనారాయణ సహాయ కోశాధికారులు బూర రవీందర్ అనుమాండ్ల రమేష్ గుండు సురేష్ ఆర్గనైజర్లు చిమ్మని చంద్రమౌళి దేవులపల్లి రవీందర్ వలుపదాసు కృష్ణ కందగట్ల శ్రీరాములు కార్యవర్గ సభ్యులు పరిమళ గౌరమ్మ అనుమాండ్ల ఉపేందర్ దేవులపల్లి శ్రీనాథ్ పరికిపండ్ల రమేష్ బాబు భక్త మార్కండేయ పరపతి సంఘం అధ్యక్షులు జడల శ్రీనివాస్ కోశాధికారి రాంపల్లి రాజమల్లు కమిటీ సభ్యులు బండారి సదానందం తదితరులు పాల్గొన్నారు.

పండగకి ఊరెళ్తున్నారా అయితే జాగ్రత్త

ఇంతేజార్ గంజి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.ఎ షూకూర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సంక్రాంతి పండుగ సందర్భంగా వరంగల్ పట్టణ ప్రజలకు ఇంతేజార్ గంజి పోలీస్ వారి సూచనలు.మీ ఇంటి భద్రత గురించి ఈ కింది. సూచనలు తప్పక పాటించగలరు.ఊరుకు వెళ్లే ముందు పేపర్ వాళ్ళని, పాల ప్యాకెట్ వేసే వాళ్ళని మీరు వచ్చేవరకు ఇంటికి రావద్దని చెప్పండి. ఇంట్లో విలువైన వస్తువులు పెట్టకుండా లాకర్లలో పెట్టండి.వీలైనంత వరకు ఇంటి చుట్టూరా సి సి కెమెరాలు పెట్టుకోగలరు.మీ %జజ% కెమెరాలు పనిచేస్తున్నయో లేవో చెక్ చేసుకోండి.మీ ఇంటి మెయిన్ డోర్ తాళం వేసినపుడు తాళం కనపడకుండా డోర్ కర్టెన్ వేయగలరు.మీరు ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి పక్కన గల వారిని ప్రతిరోజు మీ డోర్ యొక్క తాళము చెక్ చేయమని చెప్పగలరు.
ఇంటి ఆవరణలో/హాల్లో లైట్ వెలిగేలా చూడండి.మీ ఇంట్లో పని చేసే పని వాళ్ళని ప్రతిరోజు ఇంటి ముందర శుభ్రం చేసి ముగ్గులు వేయమని చెప్పగలరు.మీ ఇంటి పక్కన ఉన్న వారిని ప్రతిరోజు మీ ఇంటిపై నిఘా వేసి ఉంచమని చెప్పగలరు.మీరు పండగ కోసం ఇల్లు వదిలి వేరే వాళ్లకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వగలరు.

ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యచరణ సమన్వయ సమావేశం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్,మహిళ శిశు సంక్షేమ శాఖామంత్రి దనసరి అనసూయ సితక్క, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజ్, హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల,రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశానికి లిరాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కులంకషంగా సమీక్షించి సమర్థ నిర్వహణకు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.పాల్గొన్న కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, షేక్ రైజ్వాన్ బాషా, దివాకర, కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, ఐటిడిఎ పి ఓ మిశ్రా, ఆరు జిల్లాల ఆదనపు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు భోగి ,సంక్రాంతి శుభాకాంక్షలు

పొన్నం ప్రభాకర్ రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి.

వరంగల్నీలగిరి వార్త.

రాష్ట్ర ప్రజలకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భోగి ,మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండగ సందర్భంగా వేసే భోగి మంటలు అందరి జీవితాల్లో భోగ భాగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. మకర రాశిలోకి సూర్యుడి ప్రవేశంతో ప్రారంభమయ్యే ఉత్తరాయణం పుణ్యకాలమని ప్రజల జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ సుఖసంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. ప్రజలు సిరి సంపదలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సంస్కృతి సాంప్రదాయాలు పరిమళించే ఈ సంక్రాంతి ముగ్గులు, గొబ్బెమ్మలతో ప్రతి ఇంటా పండగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని సూచించారు. పండగ పూట పిల్లలు పతంగులు ఎగురవేసే సమయంలో పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
సంక్రాంతి పండుగ సందర్భంగా తెలంగాణ లో ప్రజా పాలన ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందని గుర్తు చేశారు.ప్రతి రైతు కుటుంబం ఆనందంగా గడుపుతున్నారని రైతులకు 2 లక్షల రుణమాఫీ పూర్తి, సన్న వడ్ల కి 500 బోనస్,రైతు భరోసా 12 వేలకు పెంచడం, ఇందిరమ్మ ఆత్మీయ కానుక ద్వారా భూమి లేని వ్యవసాయ కూలీలకు 12 వేల ఆర్థిక సహాయం, కొత్త రేషన్ కార్డులు , ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక ఈ పండగ సందర్భంగా ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా ఉంటాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

రాష్ట్ర జిల్లా ప్రజలకు భోగి మకర సంక్రాంతి

అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భోగి,మకర సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రైతు రుణమాఫీ, సకాలంలో ధాన్యం కొనుగోళ్లు, సన్నాలకు 500 రూపాయల బోనస్ తదితర కార్యక్రమాలతో పాటు ఈ ఏడాది నుంచి రైతులు, వ్యవసాయ కూలీలకు అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, పేద ప్రజలకు ఉద్దేశించిన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక తదితర కార్యక్రమాలతో వ్యవసాయ కుటుంబాలతో పాటు అన్ని వర్గాల ప్రజల్లో సంతోషం వెల్లివిరుస్తున్నదని మంత్రి సురేఖ అన్నారు. తెలంగాణ రాష్ట్రం భోగభాగ్యాలతో, సిరిసంపదలతో సమృద్ధిగా వర్ధిల్లాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు. పతంగులను ఎగరవేసే సమయంలో చైనా మాంజాను వాడి పశుపక్ష్యాదులకు హాని కలిగించవద్దని మంత్రి యువతను కోరారు. ఉత్తరాయణ పుణ్యకాలంలో అంతా మంచి జరగాలని మంత్రి సురేఖ భగవంతుని ప్రార్థించారు.

ఎంపీ వద్దిరాజు సంక్రాంతి శుభాకాంక్షలు

ఖమ్మం నీలగిరి వార్త. జనవరి 12

సంక్రాంతి పండుగ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలుగు ప్రజలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వాసులు, దేశంలోని వివిధ రాష్ట్రాలు, విదేశాలలో స్థిరపడిన, నివసిస్తున్న తెలుగు వారందరికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు. భోగి మంటలు వేసేట ప్పుడు, పతంగులు ఎగరేసే సం దర్భాలలో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర యు వతకు హితవు పలికారు.కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంక్రాంతి ప్రశాంతంగా జరుపు కోవల సిందిగా ఎంపీతెలుగు వారందరిని కోరారు.

కురుమ కుల సంఘం భవన నిర్మాణానికి రూ 20 లక్షలు మంజూరు

క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ

నర్సంపేట నీలగిరి వార్త.

నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలో కురుమ కులసంఘం భవన నిర్మాణానికి రూ 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామి ఇచ్చారు.నర్సంపేట పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నాడు డివిజన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం భాద్యులు తమకు నియోజకవర్గ స్థాయిలో కుల సంఘం భవనం లేదని, భవన నిర్మాణానికి కృషి చేయాలని కోరడంతో స్పందించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మీరు ఐక్యమై స్థలాన్ని ఏర్పాటు చేసుకుంటే రూ 20 లక్షలతో భవన నిర్మాణంకు నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, బీరప్ప కురుమ కుల సంఘం డివిజన్ అధ్యక్షుడు బుడగొండ బిక్షపతి, కార్యదర్శి కంకల రాజు కుమార్, కోశాధికారి అల్లి రవి, డివిజన్ భాద్యులు కోరె సుధాకర్, కంచు రాజు, కంచు రవి, కొమ్మ కిరణ్, అమ్మ కిరణ్, చీర వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భారత్ వికాస్ పరిషత్ (బివిపి) ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమకొండ లోని వివిధ పాఠశాలల్లో విడివిడిగా జరిగిన కార్యక్రమాల్లో వివేకానందుని ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. కే. ఎల్ రెడ్డి కాలనీలోని డెఫ్ నైల్ హై స్కూల్లో జరిగిన కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డా. సుధీర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు వివేకానందుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని తమ భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బివిపి బాధ్యులు వివేకానంద ప్రసాద్, వి. రామారావు, రామానుజ స్వామి,పాల్గొన్నారు. అవంతి హై స్కూల్లో న్యూ శాయంపేటలోని అవంతి హై స్కూల్ లో జరిగిన మరో కార్యక్రమంలో బి వి పి జనరల్ సెక్రటరీ కే. సత్యనారాయణ ముఖ్య అతిథి గా పాల్గొని, విద్యార్థి నీ విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకొని మంచి అలవాట్లను అలవర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బివిపి భాద్యులు వెంకట్ రెడ్డి,యం దామోదర్, పాఠశాల ప్రిన్సిపాల్ గీతరాణి శృతి,తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు వివేకానందుని వేషధారణ చేసిన కార్యక్రమాలు ఆకట్టు కొన్నాయి.

కాంగ్రెస్ హయంలో సంక్షేమం అనేది నిరంతర ప్రక్రియ

ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో. జనవరి 12

– తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాలుగు సంక్షేమాల అమలులో అవలంభించాల్సిన విధివిధానాల పై హన్మకొండ ఐడీవోసీలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులతో సమావేశంహాజరైన మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఇతర ప్రజా ప్రతినిధులు

: కాంగ్రెస్ హయంలో సంక్షేమం అనేది నిరంతర ప్రక్రియ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అనివార్య కారణాలరీత్యా మొదటి విడతలో అర్హత ఉండి లబ్ధి చేకూరని వాళ్లకు తరువాత విడతల్లో లబ్ధి చేకూరుతుందనే భరోసా అధికారులు ఇవ్వాలన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ మొదలు కానున్న నేపథ్యంలో హన్మకొండలోని ఐడీవోసీలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఉన్నతాధికారులు, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర కార్పొరేషన్ల చైర్మన్లతో పథకాల అమలులో అవలంభించాల్సిన విధి విధానాల పై ముందస్తు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్ చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల కలెక్టర్లు , అసిస్టెంట్ కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులు పథకాల అమలు నేపథ్యంలో అర్హుల ఎంపిక ప్రక్రియలో అవలంభిస్తున్న విధి విధానాలను తొలుత వివరించారు. ఇందులో భాగంగా పలువురు అధికారుల, ప్రజాప్రతినిధుల సందేహాలను మంత్రి పొంగులేటి నివృత్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... పేదోడి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తి అయిందని పేర్కొన్నారు. గడిచిన సంవత్సర కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసామని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మరికొన్ని సంక్షేమ పథకాలను పేద ప్రజల దరి చేర్చాలనే సదుద్దేశంతో 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పైన పేర్కొన్న నాలుగు సంక్షేమాలను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసుకోబోతున్నామని అన్నారు. అర్హత ఉండి రేషన్ కార్డుకు కానీ, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియకు కానీ ఏదైనా కారణాల రీత్యా యాప్ లో నమోదు కాకపోతే వాటిని మ్యానువల్ గా నమోదు చేసు కుని తరువాత విడతల్లో వారికి లబ్ధి చేకూరుతుందనే భరోసా ముందుగానే ఇవ్వాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేకూరాలని సూచించారు. పార దర్శకంగా ఎంపిక ప్రక్రియ ఉండాలన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్క అధికారులు, సిబ్బంది కృషి చేయాలని పేర్కొన్నారు.

క్యాబినెట్ ప్రమాణస్వీకారం అత్యంత వైభవంగా జరిగినది

ఖమ్మం ,నీలిగిరి వార్త బ్యూరో. జనవరి 12

కార్యక్రమంలో కొత్త వెంకటేశ్వర రావు మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న సేవలను ప్రజల దగ్గరకు చేర్చే విధంగా ప్రయత్నం చేస్తానని తెలియజేశారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ మాజీ మంత్రివర్యులు శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ కొత్త వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో గతంలో వలె ఈ సంవత్సరం కూడా ముందుకు తీసుకెళ్తారని తెలియజేసినారు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ గార్లపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ పథకాలు మొత్తం కూడా అందరికీ వివరించారు ఈ కార్యక్రమంలో స్థానికులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు చిన్ని కృష్ణరావు వేములపల్లి వెంకటేశ్వరరావు వాసవి క్లబ్ అధ్యక్షుడిగా పసుమర్తి రామ్మోహన్ రావు క్యాబినెట్ సెక్రటరీ గోళ్ళ రాధాకృష్ణమూర్తి క్యాబినెట్ ట్రెజరర్. గుంటుపల్లి దివాకర్ గుప్తా డిప్యూటీ గవర్నర్ మశెట్టి వరప్రసాద్ ఆఫీసర్లు కడవెండి శ్రీనివాస్ రేగురి హనుమంతరావు ఎర్రం సుజాత గుమ్మడివెళ్ళి శ్రీనివాస్ మాడిశెట్టి మదన్మోహన్ ఇతరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం నీలి గిరి వార్త బ్యూరో జనవరి 12 :

మున్నేరు నది ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూమి సేకరణకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ, భూసేకరణ పనుల పురోగతిపై సమీక్షించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ వివరాలను, నిర్మాణ పురోగతిని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మున్నేరు నదీ తీరం వెంబడి రూ. 690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిందని, రెండు వైపులా గోడ నిర్మాణానికి ప్రస్తుత అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి నందు 5.1 కిలో మీటర్లు రూరల్ మండలం వైపు, 1.7 కిలో మీటర్ల ఖమ్మం అర్బన్ వైపు నిర్మించవచ్చని అన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వరరావు, ఇఇ అనన్య, ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భూ వివాదాల పరిష్కారానికి కృషి : మంత్రి

ఖమ్మం : నీలి గిరి వార్త బ్యూరో

రెవెన్యూ, అటవీ భూ వివాదాల పరిష్కారానికి కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో రెవెన్యూ , అటవీభూములలో ఉన్న సమస్యల పరిష్కారం, రెవెన్యూ ప్రైవేట్ వ్యక్తుల మధ్య ఉన్న భూ వివాదాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్మెంట్ పట్టాలలో గత 40 సంవత్సరాలుగా క్షేత్ర స్థాయిలో రైతులు సాగు చేస్తున్నారని, రైతులకు ఉన్న భూ సమస్యలు రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పని చేసి పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఆర్డీవోలు, నరసింహారావు, రాజేందర్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వివేకానంద జయంతి ఉత్సవాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నెహ్రూ కేంద్ర జిల్లా అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు ఆదివారం విద్యార్థి కంప్యూటర్స్ సంస్థ లో ఘనంగా వివేకానంద జయంతి జరుపుకోవడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా విద్యార్థి కంప్యూటర్స్ సంస్థ డైరెక్టర్ పవన్ కుమార్ హాజరై విద్యార్థులకు వివేకానంద దేశ సేవకై యువతకు స్ఫూర్తి దాతగా దేశానికి యువత మంచి ఆలోచనతోని యంగ్ డైనమిక్ యంగ్ లీడర్ గా ఎదగాలని ఆశయంతో వివేకానంద పూర్తి నిచ్చారని తెలియపరుస్తూ ఈ యొక్క ప్రోగ్రాంను కొనసాగించడం జరిగింది భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని ఆదివారం విద్యార్థులకు లైవ్ కాస్ట్ ద్వారా చూపించడం జరిగింది కావున ఈ యొక్క ప్రోగ్రాంకు ఆర్గనైజర్ గా వెల్దండ సురేష్ గాలి బిక్షపతి విద్యార్థి కంప్యూటర్స్ టీచర్స్ రాజ్ కిషోర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ హనుమకొండ రామ్ నగర్ లో తమ నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు రాంనగర్ లోని తమ నివాసానికి చేరుకుని తమ సమస్యలను మంత్రి కొండా సురేఖ కి విన్నవించారు. వారి సాధక బాధకాలను మంత్రి కొండా సురేఖ సహృదయంతో విని సంబంధిత పలువురు అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ గారు మాట్లాడుతూ, ఏ సమస్యలున్నా ప్రజలు తనను సంప్రదించవచ్చునని కొండా సురేఖ ప్రజలకు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేనిపక్షంలో తనకు తెలియజేయాలని వారికి సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాలజీవితాల్లో వెలుగులు నింపేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని మంత్రి కొండా సురేఖ వారికి భరోసానిచ్చారు.

దోణ గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఆవరణలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ పరిధిలోని న్యూ శాయంపేట ధోణ గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఆవరణలో రూ. 54లక్షలతో అంతర్గత రోడ్డు, సైడ్ డ్రైనేజీ, ఆలయ చుట్టూ గిరి ప్రదీక్షణ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ , వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , నగర మేయర్ గుండు సుధారాణి అంతక ముందు ఎమ్మెల్యే, మేయర్ శ్రీ లక్ష్మీ న్నసింహ స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. అంగరంగ వైభావంగా జరుగుతున్న శ్రీ గోదా దేవి కళ్యాణ వేడుకలో పాల్గొన్నారు.ఆలయ ఆవరణలో ఉన్న గోశాలను ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మోహన్ రావు, డివిజన్ అధ్యక్షులు సురేందర్, నాయకులు రమేష్,కృష్ణ,వేణు మరియు అధికారులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్ర ప్రజలకి సంక్రాంతి శుభాకాంక్షలు: ఎంపీ రవిచంద్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సంక్రాంతి పండుగ సందర్భంగా బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలుగు ప్రజలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వాసులు, దేశంలోని వివిధ రాష్ట్రాలు, విదేశాలలో స్థిరపడిన, నివసిస్తున్న తెలుగు వారందరికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.భోగి మంటలు వేసేట ప్పుడు, పతంగులు ఎగరేసే సందర్భాలలో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర యువతకు హితవు పలికారు.కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంక్రాంతి సంబురాలను ప్రశాంతంగా జరుపుకోవలసిందిగా ఎంపీ వద్దిరాజు తెలుగు వారందరిని కోరారు.